
ముదిరాజులు సేవా కార్యక్రమాలు చేపట్టాలి



రాష్ట్ర ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బి.నారాయణ ముదిరాజ్

నవతెలంగాణ జోగిపేట

అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని రాష్ట్ర ముదిరాజు సేవా సమితి అధ్యక్షులు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు బి.నారాయణ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన జోగిపేటలో విలేకరులతో మాట్లాడారు. అక్టోబర్ 1వ తేదీన అన్ని గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం, రెండవ తేదీన మహాత్మా గాంధీ విగ్రహాలకు పాలాభిషేకం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అనుబంధ సంఘం రాష్ట్ర ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజల గుర్తింపు పొందాలని, రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ముదిరాజులంతా ఐక్యంగా కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 1 అక్టోబర్ 2023 | www.navatelangana.com

అగర్వాల్ పరిశ్రమలో సీఐటీయూను గెలిపించాలి



నవతెలంగాణ పటాన్‌చెరు: కార్మికుల సంక్షేమమే సీఐటీయూ లక్ష్యమని, అగర్వాల్ రబ్బర్ పరిశ్రమలో సీఐటీయూను గెలిపించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని అగర్వాల్ రబ్బర్ పరిశ్రమలో వచ్చేనెల 3న జరిగే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలను పురస్కరించుకొని శనివారం పరిశ్రమ ముందు జరిగిన గేట్ మీటింగ్‌లో మల్లేశం మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం సిఐటియూ అని అన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో అనేక పరిశ్రమల్లో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం పని చేస్తున్న సంఘం సిఐటియూ అని అన్నారు. కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వంతో, యాజమాన్యాలతో పోరాడి కార్మికులను, కార్మిక కుటుంబాలను కాపాడుకునేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్మికులు ఇతరుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, 3న జరిగే ఎన్నికల్లో చుక్క గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సిఐటియుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి, నర్సింహ్మా రెడ్డి, రాజు, శ్రీనివాస్, రామకృష్ణ, సత్యనారాయణ వివిధ పరిశ్రమల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

గృహలక్ష్మితో సొంతిల్లు సాకారం

- పేదల ఆత్మబంధువు కేసీఆర్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ జిన్నారం



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒకవైపు ఖాళీ సొంత జాగా ఉంటే మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకాన్ని మరోవైపు అందిస్తూ సీఎం కేసీఆర్ పేదల పాలిట ఆత్మబంధువుగా నిలుస్తున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభివర్ణించారు. జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాలి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మహిళల పేరుపై ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తూ మూడు విడతల్లో డబ్బును అందజేయడం జరుగుతుందన్నారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులైన వారికి పథకాన్ని వర్తింప చేస్తున్నామన్నారు. గత 65 సంవత్సరాలలో చేయని అభివృద్ధి పదేళ్లలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం దేశంలోని అత్యంత అవినీతికి కేంద్రంగా నిలిచాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వారికే ఇళ్లను కేటాయించి, కోట్ల రూపాయల నిధులను పక్కదోవ పట్టించారని విమర్శించారు. ప్రజల అభివృద్ధి ,సంక్షేమాన్ని పట్టించుకోని ప్రతిపక్ష పార్టీలు మొసలి కన్నీరు కారిస్తూ బూటకపు హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి, సంగా రెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, సర్పంచులు సరిత సురేందర్ గౌడ్, అంత రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, జనార్దన్, శివరాజ్, ఖదీర్లతో పాటు జిన్నారం మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పటాన్చెరు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, లబ్ధిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎంపికలో.. హస్తం కుస్తీ



- వడపోతలో కుదరని ఏకాభిప్రాయం
- ఉమ్మడి జిల్లాలో తేలని అభ్యర్థుల ఎంపిక
- షెడ్యూల్ సమీపిస్తున్నా కాంగ్రెస్‌లో గప్‌చుప్
- వలసలపైనే దృష్టి
- ప్రజాల్లోకి వెళ్లలేకపోతున్న ఆశావహులు

అభ్యర్థుల ఎంపికలో హస్తం నేతలు కుస్తీ పడుతున్నారు. నోటిఫికేసన్ విడుదలయ్యే సమయం సమీపిస్తున్నా కనీసం తొలి జాబితా కూడా ప్రకటించలేదు. అభ్యర్థుల వడపోతలో ఏకాభిప్రాయం కుదరక ఢిల్లీ పెద్దల చుట్టూ తిరుగుతున్నారు. అభ్యర్థుల ఖరారు కంటే వలసలపైనే ఎక్కువ దృష్టి సారించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం జనంలోకెళ్లి ప్రచారం చుట్టేస్తున్నారు. పదకొండు స్థానాల్లో కనీసం సగం సీట్లల్లో కూడా ఏకాభిప్రాయం రాలేదంటే కాంగ్రెస్‌ది ఎంత కలహాల కాపురమో అర్థమవుతుందని ఆ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. టికెట్ వస్తుందో..? రాదో..? అనే స్పష్టత రాకపోవడంతో ఆశావాహులు సైతం ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సంస్థాగతంగా పట్టుంది. పేరుగాంచిన నాయకత్వం కూడా ఉంది. మాజీ డిప్యూటీ సీఎంగా పనిచేసిన దామోదర రాజనర్సింహ ఏఐసీసీ సభ్యులుగా ఉండగా... టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, మాజీ మంత్రులు డాక్టర్ చంద్రశేఖర్, గీతారెడ్డి లాంటి ఉద్దండులైన నాయకులున్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కూడా ఇదే జిల్లా నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరో ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, యువ నాయకులు సైతం వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమాయత్తమవతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అధికార బీఆర్ఎస్ పార్టీకి బలమైన ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో క్యాడర్ ఐక్యత ఉన్నప్పటికీ లీడర్ల అనైఖ్యతే ప్రధాన సమస్యగా ఉందనేది ఆ పార్టీ శ్రేణులు చెబుతున్న మాట.

కుదరని ఏకాభిప్రాయం

ఉమ్మడి మెదక్ జిల్లాలో సగం సీట్లకు ఇద్దరు చొప్పున్నే దరఖాస్తు చేశారు. వారిలో ఒకర్ని ప్రకటిస్తే ప్రజల్లోకెళ్లి వెళ్లి ప్రచారం చేసుకుంటుమాని ఆశావాహులు అభిప్రాయపడుతున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం టికెట్ కోసం కాట శ్రీనివాస గౌడ్, గాలి అనిల్‌కుమార్ ఇద్దరు దరఖాస్తు చేశారు. వీరిలో ఒకర్ని ఎంపిక చేసే విషయంలో సిగపట్లు పడుతున్నారు. వీరిని కాదని బీఆర్ఎస్ నుంచి ఓ యువ నాయకుల్ని చేర్చుకుని టికెట్ ఇవ్వాలని అధిష్టానం పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. నారాయణఖేడ్‌లో మాజీ ఎంపీ సురేష్ షేట్కర్, సంజీవరెడ్డి ఇద్దరు కూడా నువ్వా నేనా అన్నట్లు ప్రయత్నిస్తున్నారు. వీరిలోనూ ఒకర్ని ఫైనల్ చేసే విషయంలో సఖ్యత కుదర్లేదు. ఎస్సీ రిజర్వుడ్ జహీరాబాద్ టికెట్ కోసం మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు టికెట్ ఇవ్వాలని అధిష్టానం చూస్తుండగా స్థానిక నాయకులు వ్యతిరేకిస్తున్నారు. అందోల్‌లో దామోదర రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష దరఖాస్తు చేశారు. ఇద్దరిలో ఎవరు బరిలో దిగేది తేలట్లేదు. సంగారెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, శంకర్‌రెడ్డి, సంగమేశ్వర్, ముకీం దరఖాస్తు చేశారు. జగ్గారెడ్డికే అవకాశమున్నా ప్రకటించని పరిస్థితి ఉంది. నర్సాపూర్‌లో గాలి అనిల్, ఆకుల రాజిరెడ్డి, అంజనేయులుగౌడ్ ఇతరులు పోటీ పడుతున్నారు. మైనంపల్లి హనుమంతారావు, కొడుకు రోహిత్‌రావు కాంగ్రెస్‌లో చేరడంతో మెదక్ టికెట్ ఇస్తారనే ప్రచారముంది. దీంతో మెదక్ డీసీసీ అధ్యక్షులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అసంతృప్తికి గురయ్యారు. మ్యాడం బాలకష్ణ సైతం పోటీ పడుతున్నారు. దుబ్బాకలో చెరుకు శ్రీనివాసరెడ్డి, కత్తి కార్తిక, శ్రావణ్‌కుమార్, హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్, అలిగిరెడ్డి శ్రావణ్‌రెడ్డి, గజ్వేల్‌లో నర్సారెడ్డి, జశ్వంతరెడ్డి, సిద్ధిపేటలో మరికంటి భవానీరెడ్డి, తాడూరు శ్రీనివాసగౌడ్, గూడూరు శ్రీనివాస్, మీసం నాగరాజు, దరిపల్లి చంద్రం, వర్మ, హరికృష్ణ టికెట్ కోసం పోటీ పడుతున్నారు.

వలసలు...వెంటనే అసమ్మతులు

మైనంపల్లి హనుమంతారావు, రోహిత్‌రావులు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీకి బలం చేకూరనుంది. మరో పక్క నష్టం కూడా అంటున్నారు. మెదక్‌లో ఎంతో కాలంగా పార్టీ కోసం పనిచేసి టికెట్ ఆశిస్తున్న నాయకులు అసంతృప్తికి గురవుతున్నారు,. మ్యాడం బాలకృష్ణ, కంటారెడ్డి తిరుపతిరెడ్డి మైనంపల్లి కుటుంబానికి సహరించకపోతే కాంగ్రెస్‌కు లాభం కంటే నష్టమే జరుగుతుందనే చర్చ ఉంది. టికెట్ రాని పక్షంలో అనుచరులతో చర్చించి తన నిర్ణయం ప్రకటిస్తానని కంటారెడ్డి తిరుపతిరెడ్డి ప్రకటించడంతో మెదక్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆయోమయం నెలకొంది. పటాన్‌చెరులో కాట శ్రీనివాస్‌కు కాకుండా బీఆర్ఎస్ నాయకుడైన నీలం మధుకు అవకాశం ఇస్తే దామోదర రాజనర్సింహ గ్రూపంతా సహాయ నిరాకరణ చేస్తుందనే చర్చ నడుస్తోంది. జహీరాబాద్‌లో చంద్రశేఖర్ పట్ల కూడా స్థానికుల వ్యతిరేకత కనిపిస్తుంది. నర్సాపూర్‌లోనూ వలసొచ్చే వాళ్లకే ఇస్తే గాలి అనిల్, రాజిరెడ్డి ఏ మేరకు సహకరిస్తారనేది చూడాలి.

ప్రచారంలో వెనుకంజ

ఈ నెలలో నోటిఫికేషన్ రానుంది. బీఆర్ఎస్ ముందస్తుగానే అభ్యర్థుల్ని ప్రకటించి ప్రచారంలోకి దించింది. కాంగ్రెస్ పార్టీలో మొదట్లో ఆడావుడి చేసి తొలి జాబితా ప్రకటిస్తున్నామని చెప్పినా కనీసం ముఖ్య నాయకుల పేర్లు కూడా ప్రకటించలేదు. అందోల్‌లో మాత్రమే తనకే టికెట్ అనే ధీమాతో దామోదర్ రాజనర్సింహ్మ తన కూతురు త్రిష ద్వారా నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పండగలకు వచ్చి పోవడం తప్ప ఎన్నికల క్యాంపెయిన్ చేయట్లేదు. మిగతా 9 నియోజకవర్గాల్లో ఆశావాహులెవ్వరూ ప్రజల్లో తిరిగి ప్రచారం చేసుకునే పరిస్థితి లేదు. టికెట్ల కోసం ఢిల్లీ, హైదరాబాద్ పెద్దల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు.

శిశుగృహను ప్రారంభించిన మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట



3 నెలల వయస్సున్న చిన్నారి చిరునవ్వులు చిందిస్తూ అమాయకంగా శిశుగృహ ఆయాల చేతిలో ఆడుకుంటూ కనబడటంతో, ఆ పాపను ఎత్తుకొని ఇంకా పేరు పెట్టని ముద్దులొలుకుతున్న ఆ చిన్నారికి శ్రీజ అని పేరు పెట్టి , శ్రీజ ముఖంలో ఎప్పటికి చిరునవ్వులు తొలగని విదంగా తల్లిదండ్రులు లేని లోటు కనబడకుండా, ఆనందంగా పెరిగి, నిండునూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించేలా శిశు గృహ అధికారులు ఉన్నంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు సూచిస్తూ, శ్రీజను మంత్రి ఆశీర్వదించారు. శనివారం రాష్ట్ర ఆర్థిక,వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు సిద్దిపేట జిల్లా కేంద్రంలో 30 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శిశుగృహను ప్రారంభించారు. ఈ సందర్భంగా శిశు గృహలో అనాధ శిశువులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమ ఆప్యాయతలకు నోచుకోని ఇలాంటి అనాధ పిల్లలకు సేవచేయడం ప్రజా ప్రతినిధులుగా మాకు చాలా సంతృప్తిని ఇస్తుందని, అనాధ శిశువులందరినీ శిశు గృహ అధికారులు సొంత బిడ్డల లాగా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై వేధింపులు ఆపాలి

- అంగన్వాడీ యూనియన్ సదాశివపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు సంగీత
- 20వ రోజుకు చేరిన అంగన్వాడీ సిబ్బంది సమ్మె

నవతెలంగాణ- సదాశివపేట







అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ హెల్త్ కార్డులు గ్రాటివిటీ అమలు చేయాలని, ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని సదాశివపేట ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు సంగీత డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరిన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట పొర్లు దండాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ సదాశివపేట ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు సంగీత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. తీవ్రమైన పని భారంతో అంగన్వాడీలు బాధపడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సంగీత, లక్ష్మి, ఇందిరా, విజయలక్ష్మి, మహేశ్వరి, మౌనిక, సంగీత, కల్పన, అనురాధ పాల్గొన్నారు.

నవతెలంగాణ జోగిపేట : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె శనివారం 20వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా జోగిపేటలో అంగన్వాడి కార్యకర్తలు పొర్లు దండాలు కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, నాయకురాలు ఇందిరా, శేఖమ్మ, పార్వతి, స్వరూప, శశికళ, శోభారాణి, హిమబిందు, అరుణ, జయమ్మ, బాలమణి, ఈశ్వరమ్మ, సాయమ్మ సుమిత్ర, ప్రమీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఝరాసంగం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గత 20 రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. శనివారం కార్యాలయం ముందు పొర్లు దండాలు పెడుతూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం తమకు రావలసిన బెనిఫిట్స్ ను కల్పించలన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆయిల్‌పామ్ సాగుతో నెలనెలా ఆదాయం

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- ఆయిల్‌పామ్ కర్మాగారాన్ని ప్రారంభించిన మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట, నంగునూరు

ఆయిల్‌పామ్ సాగు చేస్తే... పాడి బర్రె ఇంట్లో ఉంటే ఎలా ఆదాయం ఉంటుందో, సర్కార్ నౌకరికి నెలనెలా ఎలా ఆదాయం వస్తుందో అలా నెలకు రూ.12 వేల ఆదాయం వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్‌పామ్ కర్మగారానికి మంత్రి హరీశ్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకపోతే ఈరోజు సిద్దిపేట జిల్లాకి ఆయిల్ ఫామ్ కర్మాగారం వచ్చేదా, ఈ ప్రాంత రైతులకు శుభదినం, 300 కోట్ల రూపాయలతో ప్రారంభించబోతున్న ఈ కర్మాగారం ఇక్కడి ప్రాంత రైతుల ఆర్థిక పరిస్థితిని మార్చబోతుందని అన్నారు. హరిత విప్లవ సృష్టికర్త డాక్టర్ స్వామినాథన్ అంత్యక్రియలకి రాష్ట్ర వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి పోయారని, అందుకే ఇక్కడికి రాలేకపోయారని, మనందరికీ శుభాకాంక్షలు తెలియజేశారని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి రైతులతో శిక్షణ కార్యక్రమాలు రైతుల తోటలోనే నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం కష్టపడి కాళేశ్వరం కట్టుకున్నాం, 24 గంటల కరెంటు తెచ్చుకున్నాం, కానీ సాంప్రదాయ పంటల వల్ల రైతులు నష్టపోతున్నారని, ఆయిల్ పామ్ సాగుతో ప్రభుత్వ ఉద్యోగం లాగా నెలనెలా ఆదాయం వస్తుందన్నారు. ఒక సంవత్సరం లక్షా 56 వేల కోట్ల రూపాయల విలువైన మంచి నూనెను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. 40 శాతం మాత్రమే మన భారతదేశంలో సాగవుతే 60 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మనల్ని పరిపాలించిన పాలకులకు దూరదృష్టి, ముందుచూపు లేక దేశం ఈరోజు ఈ దౌర్భాగ్య పరిస్థితిలో ఉందన్నారు. దేశంలో 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతే తప్ప ఈ పరిస్థితిని అధిగమించలేమని, 20 లక్షల ఎకరాల్లో పామ్ ఆయిల్ తోటలు వేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. ఆయిల్ ఫాం సాగు రైతన్న ఆదాయం బాగు అని అన్నారు. కొందరు అంటారు తెలంగాణ వస్తే ఏమొచ్చింది అని, తెలంగాణ వచ్చింది కాబట్టే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నాం, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నాము కాబట్టి గాలిలో తేమశాతం పెరిగి ఈరోజు ఇక్కడ పామాయిల్ సాగు చేయగలుగుతున్నామని అన్నారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాలు ఇచ్చి రైతులను ఆత్మహత్యలపాలు చేశారు గత పాలకులని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గౌరవం పెంచిండు, రైతుల ఆదాయం పెంచిండు, రైతుల భూమి విలువ కూడా పెరిగేలా చేశారని అన్నారు. ఉమ్మడి పరిపాలనలో వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతంలోనే అత్యధిక భూమి రేట్లు ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారని అన్నారు. చంద్రబాబును ఈ వయసులో అరెస్ట్ చేయడం మంచి విషయం కాదన్నారు. ఈ కర్మాగారంలో గంటకు 120 మెట్రిక్ టన్నుల ప్రెస్సింగ్ చేసే కెపాసిటీతో నిర్మించుకుంటున్నామని, ప్రెస్సింగ్ చేసినంక మిగిలిన పొట్టుని కోళ్లకు, పశువులకు దాణాగా, మిగిలిన పిప్పితో కరెంటు తయారు చేసే కేంద్రాన్ని కూడా నిర్మించబోతున్నమని అన్నారు. ఆయిల్ రిఫైనరీ ఇక్కడే చేసి, మన నూనె పాకెట్లలో తయారుచేసి, మనమే వాడుకోబోతున్నామని అన్నారు. జీరో వాటర్ వేస్ట్ మేనేజ్మెంట్ కింద రీసైకిల్ చేసుకొని ప్రతి చుక్కను తిరిగి ఉపయోగించుకునే విధంగా టెక్నాలజీని ఇందులో ఉపయోగిస్తున్నామన్నరు. జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, ఆయిల్ ఫేడ్ కమిషనర్ హనుమంతరావు, చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎండి సురేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి, డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీ వలన 6 జిల్లాల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. 65 ఎకరాల స్థలం ఇచ్చి, రూ 300 కోట్లతో ఫ్యాక్టరీ నిర్మాణం చేయడానికి సహకరించిన మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు తరాల వారికి ఇక్కడి రైతులు తొలిమెట్టుగా నిలుస్తారని అన్నారు. ఫామ్ ఆయిల్ రైతులకు డిసిసిబి బ్యాంకు ద్వారా 60 వేల లోన్ కూడా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ ,ఆర్డీవో రమేష్, ఆయిల్ ఫామ్ సోసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ వంగ నాగిరెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, గ్రామ సర్పంచ్ అజీజ్ పాషా, ఎంపీటీసీ శనిగరం బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సోసైటీ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు,బీఆర్ఎస్ అనుబంధ సంఘాల



నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్న కొత్తలో రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడ్డామనీ ఇపుడు ముండ్రాయి గ్రామానికి నాలుగు వరుసల రోడ్డు కూడా రాబోతుందన్నారు.మహిళా సంఘాల లోన్ కోసం గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉండేదని, ఇప్పటి నుండి తిప్పలు లేకుండా డీసీసీబీ బ్యాంక్ ఉపయోగ పడుతుందన్నారు. మండలానికి ఒక బ్యాంక్ మాత్రమే ఉండే కానీ ఇపుడు అన్ని గ్రామాల్లో బ్యాంక్ లు ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఎరువుల బస్తా కోసం కాంగ్రెస్ జమానాలో ఎన్ని కష్టాలు పడ్డామన్నారు. చెప్పులు లైన్ లో పెట్టి చూసేదన్నారు.ఇపుడు కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఎరువుల కష్టాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.ఆఖరికి నాట్లు వేయడానికి పనికి మనసులు దొరుకుతలేరన్నారు. రైతు విలువ పెంచింది కేసీఆర్ అందుకే భూమి విలువ పెరిగిందన్నారు.నీళ్ల లేక ఇబ్బంది పడ్డ రోజుల నుండి నీళ్ళు ఎక్కువయ్యాయి అనే కాడికి వచ్చిందన్నారు.రైతు భీమా రైతు కుటుంబానికి బాసటగా ఉపయోగపడుతుందన్నారు. ఆసరా పెన్షన్ తో అవ్వ, తాతల అత్మ గౌరవం పెంచిండు కేసీఆర్ అని చెప్పారు.పెళ్లి ఐతే కళ్యాణ్ లక్ష్మి, గర్భిణీలకు కెసిఆర్ న్యుట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ ఇచ్చి ఇంటి వద్ద దింపుతామన్నారు.సిద్దిపేట నా కుటుంబం మీకు సేవ చేయడమే నా బాధ్యతని, ఎవరికి ఏ బాధ వచ్చిన నేను సేవ చేసేందుకు కష్టపడుతానన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాపరెడ్డి, సర్పంచ్ కమలాకర్ రెడ్డి, సోసైటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బ్యాంకు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





నవ తెలంగాణ - సిద్దిపేట: మానవీయ విలువలకు ప్రేరణ నిచ్చే ప్రవచనాలు బ్రహ్మశ్రీ చాంగంటి కోటేశ్వరరావు వి అని, వారు సిద్దిపేట లో ప్రవచనాలు చెప్పడం సిద్దిపేట ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. నేటి నుండి మూడు రోజులపాటు సిద్దిపేట పట్టణంలో మానవ విలువలపై ప్రవచనాలు వినిపించడానికి వచ్చిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ను రంగనాయక సాగర్ వద్ద ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో స్వాగతం పలికి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కాసేపు ముచ్చటించారు. మీరు సిద్దిపేట కు రావడం గొప్ప అదృష్టమని, ఈ ప్రాంతం చేసుకున్న పుణ్యమని, మీ ప్రవచనాలు గొప్ప ప్రేరణ ను కలిగిస్తాయని చెప్పారు. చాగంటి కోటేశ్వరరావు అతను ధారణ శక్తి, జ్ఞాపకశక్తి చెప్పుకోదగ్గవని, మానవ ధర్మం మీద ఆసక్తితో అష్టాదశ పురాణములను అధ్యయనము చేసి, తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ప్రవచనాలను అందిస్తూ, భక్తజన మనసులను దోచుకుంటున్నారన్నారని అన్నారు. మీ ప్రగతి ని విన్నాం.. ప్రత్యక్షంగా చూసే బాగ్యం కలిగింది.. సిద్దిపేట ఎంతో చక్కగా అభివృద్ధి చేస్తున్నారు.. మీ ప్రగతి గురించి విన్నాము.. మిమ్మల్ని కలవాలని ఎన్నో రోజుల నుండి అనుకుంటున్నానని చాంగటి మంత్రి అన్నారు. దేవుని దయవలన మీరు ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇవ్వాలని అడిగిన వెంటనే ఈరోజు సిద్దిపేటకు రావడం జరిగిందని, సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి అన్ని ప్రాంతాలలో జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇలాంటి అభివృద్ధిని సాధించిన మీకు ప్రత్యేక అభినందనలు.. మా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయాని అన్నారు.

సబ్బండవర్గాల బిడ్డగా ఎన్నికల బరిలో

- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్
- కలిసి పోరాడుదాం.. గెలిచి చూపిద్దాం
- బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు
- త్వరలో నియోజకవర్గంలో పాదయాత్ర
- బహుజనుల హక్కులే ఎజెండా
- సబండవర్గాల సమస్యల పరిష్కారమే మేనిఫెస్టో
- అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా అసెంబ్లీకి..
- పటాన్‌చెరు అంబేద్కర్ చౌక్ నుంచి బీరంగూడ వరకు మహా పాదయాత్ర





నవతెలంగాణ - పటాన్ చెరు

సబ్బండ వర్గాల ముద్దుబిడ్డగా పటాన్‌చెరు అసెంబ్లీ బరిలో నిలుస్తున్నానని భ్రమరాంబ మల్లికార్జున స్వామి సాక్షిగా చెబుతున్నాని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ ప్రకటించారు. శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానం నుంచి పాదయాత్ర నీలం మధుముదిరాజ్ ప్రారంభించారు. జనం కోరిక మేరకు నీలం మధు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం వరకు పాదయాత్రలో ముందుండి నడిచారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు పాటుపడుతూ, బీసీ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామన్నారు, బీసీ బిడ్డ చట్టసభల్లో గొంతు ఎత్తితేనే సబ్బండ వర్గాల ప్రజలందరికీ సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా చూడాలనే సంకల్పంతో వేలాది సబ్బండవర్గాల ప్రజలు తనకు మద్దతుగా తరలి రావడం సంతోషంగా ఉందన్నారు. మహా పాదయాత్రను అడ్డుకోవాలని కొందరు నేతలు ఎన్ని కుట్రలు చేసినా, పోలీస్ బలంతో పాదయాత్రను అడ్డుకోవాలని చూసినా ఆ కుట్రలను ఛేదించుకొని తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. బహుజన నాయకుని ఎదుగుదలను జీర్ణించుకోలేక కొందరు నేతలు అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఐక్యమత్యంతో చలి చీమల్లా ముందుకు కదలి ఆ కొండచిలువల పని పడదామని పిలుపునిచ్చారు. తన ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్న నాయకులకు పది మంది కుటుంబ సభ్యులు ఉంటే తనకు నియోజకవర్గ ప్రజలే కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. తన వెంట ఉన్న వేలాది మంది ఒక్కొక్కరు 100 ఓట్ల చొప్పున వేయించి భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, క్రైస్తవ, సబ్బండ వర్గాల సత్తా నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మన బలహీన వర్గాల బిడ్డలు చట్ట సభల్లో అడుగు పెడితేనే మన వర్గాలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రకు శ్రీకారం చూడుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో ప్రతి గడప తొక్కుతానని, ప్రతి ఒక్కరిని కలిసి మద్దతు కూడగట్టడంతో పాటు ప్రతి సమస్యను తెలుసుకుంటానని స్పష్టం చేశారు.కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ వర్గాలు ఏకమై మన హక్కులను సాధించుకుందామని స్పష్టం చేశారు.జనమే తన బలంగా, బహుజనుల హక్కులే ఎజెండాగా, సబండవర్గాల సమస్యల పరిష్కారమే మేనిఫెస్టో గా ముందుకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తానని ప్రకటించారు.మీ అందరూ వెంట ఉంటే మీ ఆదరాభిమానాలు ఉంటే పార్టీ గుర్తులతో పనిలేదని సబండవర్గాల ప్రతినిధిగా మీ ఇంట్లో ఒక్కడు, మీ కుటుంబ సభ్యుడైన నీలం మధు ముదిరాజ్ ఒక గుర్తుగా ముందుకు వెళదామన్నారు.నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా తనకు దేవుళ్ళతో సమానమని, తనను మీ ఇంటి బిడ్డగా భావిస్తూ పెద్ద మనసుతో తనను ఆశీర్వదించాలని కోరారు.తన మీద నమ్మకంతో వేలాదిగా తరలి వచ్చి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ కుల సంఘాల నాయకులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
ఆదివారం | 1 అక్టోబర్ 2023 | www.navatelangana.com

జోగిపేటలో ఆశాల మానవహారం



నవతెలంగాణ జోగిపేట

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ శనివారం జోగిపేట పట్టణంలోని చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ ఆశాలను ఏఎన్ఎం జేఎస్ఎం పోస్టులో ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదనపు పనులు చేయించాకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, మరియమ్మ, సంతోష, భాగ్యమ్మ, రేణుక, శిరీష, మానెమ్మ, లక్ష్మి నరసమ్మ, అనసూయ, లక్ష్మి, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సేవలకు లయన్స్ క్లబ్ ఆదర్శం



నవతెలంగాణ-రామచంద్రాపురం

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్య, వైద్య, వ్యవసాయ సదుపాయాలను అందించడంలో సంగారెడ్డి క్లబ్, జోన్‌లోని క్లబ్‌లు కృషి చేస్తున్నయని జోన్ చైర్మెన్ లయన్ గుమ్మడిదల వెంకన్న అన్నారు. శనివారం చందానగర్ లో ప్రథమ త్రైమాసిక జోన్ అడ్వైసరి కమీటి సమావేశములో వెంకన్న లయన్స్ సేవలను పెంచుటలో మరింత కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశములో సంగారెడ్డితో పాటు లయన్స్ క్లబ్ మియాపూర్, భీమా, హెూప్ క్లబ్ లు పాల్గొన్నాయి. సమావేశంలో 320 డి పూర్వ గవర్నర్ గంధాని శ్రీనివాస్, డిస్ట్రిక్ చైర్మెన్ లు లయన్ ప్రతాప్ రెడ్డి, పద్మావతి తో పాటు సంగారెడ్డి క్లబ్ కార్యదర్శి లాడె మల్లేశం, కోశాధికారి నాయికోటి రామప్ప రీజియన్ సెక్రటరి ఇ.వి.రమణ, మూడు క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిషన్లో ఉన్న సాయి నగర్ కాలనీలో శనివారం కార్పొరేటర్ పుష్ప నగేష్ సీసీ రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు సులభతరంగా ఉండే విధంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డుకి అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలు తొలగించి విశాలంగా రోడ్డు వేయిస్తామని అన్నారు. అధికారులు కాంట్రాక్టర్లు వేస్తున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాణాలకు అనుగుణంగా సిసి రోడ్డు నిర్మాణం పటిష్టంగా వేసే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, కాలనీవాసులు రవికిరణ్ గౌడ్, నారాయణ, సీఎం మల్లేష్ పండరి, భాస్కర్, అమర్, ప్రీతీ గౌడ్, అర్చన, శ్రీకాంత్ రెడ్డి, యదిరెడ్డి, అశోక్, నర్సింహయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డు పోచమ్మ బస్తీలో స్వచ్ఛత శ్రమదాన్



నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

ఇండియా స్వచ్ఛత లీగ్ 2.0 స్వచ్ఛతాహి కార్యక్రమంలో బాగంగా మున్సిపల్ పరిధి లోని పోచమ్మ బస్తీలో శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. మాజీజడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక యువత, కాలనీ వాసులు మహిళలు పెద్దఎత్తున శ్రమ దానం లో పాల్గొన్నారు ఈకార్యక్రమం లో ప్రకాశ్ రెడ్డి ,సంతోష్ రెడ్డి ,అజ్జు బాయ్,ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లిలో ఆశా వర్కర్ల మానవహారం



నవ తెలంగాణ వట్ పల్లి

మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి ఆరవ రోజుకు చేరుకున్నది. మండల కేంద్రమైన వట్ పల్లిలో ఆశ వర్కర్లు మానవహారము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లను ప్రభుత్వము నిరంతర సేవలకు వినియోగించుకుంటున్నప్పటికీ సంక్షేమానికి మాత్రము కృషి చేయకపోవడం ప్రభుత్వ తీరు శోచనీయమని పేరుకు మాత్రమే మహిళా సంక్షేమము బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ మహిళల సంక్షేమానికి ఏమాత్రం పాటుపడడం లేదని ఆశ వర్కర్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంగమని. సుమిత్ర. ఆయా గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల మాటలు నమ్మకండి



నవతెలంగాణ -కొండాపూర్

నాయకుల మాటలు నమ్మకండని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని తమిళ్‌బాయి తండాలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మోహన్ నాయక్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు ఎం.విఠల్, వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, స్థానిక సర్పంచ్ శాంతి అర్జున్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

రికార్డు ధర పలికిన లడ్డు



నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రికార్డు స్థాయిలో పలికింది. బొల్లారం పట్టణానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ, వ్యాపారవేత్త డాక్టర్ కొత్వాల్ బాల కృష్ణారెడ్డి వేలం పాటలో లడ్డూను పన్నెండు లక్షల యాభై నాలుగు వేల రూపాయలకు దక్కించుకున్నారు. రెండో లడ్డూ ను బీఆర్ఎస్ సీనియర్ నేత తూపల్లి విజయ్ భాస్కర్ రెడ్డి మూడు లక్షల అయిదు వేల రూపాయలు దక్కించుకున్నారు. నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. వారికి లడ్డూ ను బహుకరించారు. అనంతరం భారీ ఎత్తున నిమజ్జనం కు తరలివెళ్లారు.

వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

- వికలాంగుల సంక్షేమం సాధికారత కోసం వికలాంగులబంధు పథకం ప్రవేశపెట్టాలి
- 9న చలో హైదరాబాద్
- ఎన్‌పీఆర్డీ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య



నవతెలంగాణ-సదాశివపేట

వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలని, వికలాంగుల సంక్షేమం సాధికారత కోసం వికలాంగులబంధు పథకం ప్రవేశపెట్టాలని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య అన్నారు. ఈ నెల 9న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం సదాశివపేటలోని భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శి టి.గోపాల్ మాట్లాడుతూ 'దేశ వ్యాప్తంగా 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారు. 2016 ఆర్ పి డబ్ల్యుడి చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాల ప్రకారం 10-15 శాతం మంది వికలాంగులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలి. 2016 ఆర్ పి డి చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి, చైర్మెన్, సభ్యులను నియమించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న 4016 నుండి 10,000లకు పెన్షన్ పెంచాలి. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి. ఆసరా పెన్షన్లకు ఆదాయపరిమితి విధించే జీవో నెంబర్ 17 రద్దు చేయాలి. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలి. ప్రతి వికలాంగుల కుటుంబనికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. వైకల్య ధ్రువీకరణ పత్రం కలిగిన వికలాంగులకు ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. 40 శాతం వైకల్యం కలిగిన వారందరికీ బస్పాసులు ఇవ్వాలి. ఉద్యోగ నియామకల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి. వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల్లో ఐదు శాతం వికలాంగుల కేటాయించాలి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకంలో ఐదు శాతం కేటాయించాలి. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటిజం , వినికిడి పరీక్షలు, మానసిక వైకల్యం కలిగిన పిల్లల కోసం ప్రత్యేక థెరపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తల సేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా వ్యాధి కలిగిన వారికి ఉచితంగా రక్తం సరఫరా చేయాలి. వికలాంగుల వివాహ ప్రోత్సాహకం 2.50 లక్షలకు పెంచాలి. ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే 5 లక్షల రూపాయల ప్రోత్సాహకం ఇవ్వాలి. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలి. మానసిక వికలాంగుల కోసం ప్రభుత్వమే ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలి' అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి నియోజక వర్గం నాయకులు గాఫార్, బాలరాజు, కిష్టయ్య, సుధాకర్, ప్రభాకర్, మహేష్, వెంకయ్య, పద్మ, భారతమ్మ, ఆత్మకూరు అంజయ్య, సాగర్, మహిపాల్, అబ్దుల్ సామద్, యాస్మిన్ బేగం లతో పాటు వివిధ మండలాలు, గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బ్రహ్మాండమైన అభివృద్ధి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ - అమీన్ పూర్



రూ.14 కోట్లతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో రెండు గ్రామాలకు రూ.10 కోట్లు కేటాయించి ప్రతి కాలనీలో సిసి రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాలలో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లను శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా శరవేగంగా విస్తరిస్తున్న కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పదేళ్లలో రెండు గ్రామాలు పట్టణాల స్థాయికి చేరుకున్నాయని, నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని కాలనీలలో, గల్లీలలో సిసి రోడ్లు అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ కనెక్షన్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, కులాల పేరిట మతాల పేరుతో సమాజాన్ని విభజించే పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తిరిగి కాలిపోయే మోటర్లు పేలిపోయే ట్రాన్స్ఫార్మర్ల పరిస్థితులు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవినీతి లేని పారదర్శకత పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, నితీశా శ్రీకాంత్, ఉపసర్పంచులు ఫహీం, జానకి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో మల్లీశ్వర్, పంచాయతీరాజ్ డిఇ సురేష్,పలువురు అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు

నవతెలంగాణ జోగిపేట





ప్రగతి పథంలో పల్లెలు ముందుకు సాగుతున్నాయని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం అందోల్ మండలంలోని అన్నసాగర్, ఎర్రారం, నాదులాపూర్, కొండారెడ్డిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. గత పాలకులు పల్లెలను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. సీఎం ప్రత్యేక నిధుల నుంచి పంచాయతీలకు నిధులు రావడంతో రోడ్లు అద్దంలో మెరిసిపోతున్నాయి అన్నారు. డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, మిషన్ భగీరథ నీటి సరఫరా, 24 గంటల ఉచిత కరెంటు తదితర పథకాలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా సీఎం కేసీఆర్ తీసుకువెళ్తున్నారన్నారు. అన్నాసాగర్ గ్రామంలో రూ.20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ కు శంకుస్థాపన, ఎర్రారం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం, రూ.15 లక్షలతో నిర్మించనున్న యాదవ భవనానికి శంకుస్థాపన, రూ. 5 లక్షలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపనలు, రూ.1 లక్షతో బోర్ పనులు, నాదూలాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన, రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం, కొండారెడ్డిపల్లి లో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం, రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టారు. రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు పోచయ్య, భూమన్న గారి ప్రవీణ్ రెడ్డి, కవిత బాల్ సింగ్, సత్యనారాయణ, మండల రైతు సంఘం అధ్యక్షులు అశోక్, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, లింగా గౌడ్, జగన్ రెడ్డి, కృష్ణ గౌడ్, చాపల వెంకటేశం, బిర్లా శంకర్ పాల్గొన్నారు.

దళితులను అందరితో సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

దళితులందర్నీ అందరితో సమానంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం హెచ్ఆర్ ప్యాలెస్‌లో దళిత బంధు పథకం రెండో విడత లబ్దిదారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం హాజరయ్యారు. కార్పొరేషన్ ఈడీ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పశుసంవర్ధక, వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య, ఇండస్ట్రీ శాఖ అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ నరోత్తం గారు మాట్లాడుతూ దళితులను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా అర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు దళితులను అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకం కెసిఆర్ సృష్టించారని అన్నారు స్థానిక ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ వాళ్లు సర్వనాశనం



చేశారని ఎద్దేవ్య చేశారు గత పాలకులు ఈ నారాయణఖేడ్ ప్రాంతంలో ఏ అభివృద్ధి చేయకుండా మనకు మనకు కొట్లాట పెట్టి 100 ఎకరాలు కబ్జా చేశారని కాంగ్రెస్ వాళ్లపై విమర్శనాస్త్రాలు కురిపించారు నారాయణఖేడ్లో విద్య వైద్యం సంపాదన గేయంగా పనిచేశారని జేబులు నింపుకున్నారని అన్నారు రైతులకు రుణమాఫీ చేయలేదని రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వలేదని ఇప్పుడు 6 గ్యారంటీ స్కీముల పేరుతో ప్రజల దగ్గరికి మోసం, దగా, దందాలు, కబ్జాలు, దౌర్జన్యాలు చేయడానికి కాంగ్రెస్ వాళ్లు వస్తున్నారని వాళ్ళను నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు సిసి రోడ్లు కాంట్రాక్టులు నల్ల వాగు ప్రాజెక్టు 13 కోట్లు వాళ్ళ జేబుల్లో వేసుకున్నారని దుయ్యబట్టారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు రైతులకు రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు రైతు రుణమాఫీ విద్య వైద్యం ఉచితం సంగమేశ్వర ప్రాజెక్టు ఇంటింటికి నల్ల కనెక్షన్ ధాన్యాన్ని కొనుగోలు ఉన్న ధర కన్నా అదనంగా ధర నిర్ణయించి కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడిందని మిషన్ కాకతీయ మిషన్ భగీరథ గొర్రె పెంపకం చేపల పెంపకం బీసీ బందు మైనార్టీ బందు గృహలక్ష్మి దళిత బంధు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పల్లె దావకాన బస్తి దావఖాన 30 పడకల ఆసుపత్రిని 150 పడకలకు ఆస్పత్రిని నిర్మించడం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు కుల సంఘాలకు భూమి భవనాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు మళ్ళీ మాకు అధికారం ఇస్తే 10 రేట్లు అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజు ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ జెడ్పిటిసి రవీందర్ నాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ మారుతి మండల అధ్యక్షులు పరమేష్ విట్టల్ రావు పటేల్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ పనుల పరిశీలన

నవతెలంగాణ ఐడిఎ బొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను జిన్నారం మాజీ జడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి శనివారం పరిశీలించారు. కౌన్సిలర్లు జైపాల్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, సీతారాం రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూంలో హెూతికే తండా వారికి కేటాయించాలి

నవతెలంగాణ జహీరాబాద్



కోతికే లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో హెూతికే తండా ఎ ా రి క కేటాయించాలని డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి ముల్తానీ డిమాండ్ చేశారు. శనివారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణ పరిధిలో హెూతి(కే) తండా లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ను హెూతి కే తండా వాసులకు కేటాయంచాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదోద్దీన్ ఫరీరోద్దీన్ హెూతి కే తండా వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈక్కడ నిర్మాణంచే డబుల్ బెడ్ రూమ్ లో హెూతి కే తండా వాసులకు 80 కుటుంబలకు కేటాయిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇపుడు తండా వాసులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయంచక పోవడంతో ఇబ్బంది పడుతున్న అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తండా వాసులకు ఇందిరమ్మ ఇల్లు 173 ఇవ్వడం జరిగింది అన్నారు . తండవాసులు మాట్లాడుతూ గత 50 సంవత్సరం నుంచి మేము నివాసితున్న మా ప్లాట్లలను లాక్కొని మమ్మల్ని ఏ లాగొటే ప్రయత్నం లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జహీరాబాద్ మండల ఉపాధ్యక్షులు నాగి శెట్టి , యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రాజు నాయక్, తండా కార్బరీ తులసీరాం, కిసాన్ రాథోడ్, తండా వాసులు మరియు మహిళల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జ్యోతినగర్‌లో స్వచ్ఛత శ్రమదాన్

నవతెలంగాణ ఐడిఎ బొల్లారం



ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోనీ జ్యోతినగర్‌లో స్వచ్ఛత శ్రమదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... కాలనీ ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకునేలా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాలనీలో పోగైన చెత్తాచెదారాలను చీపురు పట్టి శుభ్రం చేశారు. స్వచ్ఛత కార్యక్రమాలను మున్సిపాలిటీలో విజయవంతం చేయాలని కౌన్సిలర్ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సీతామహాలక్ష్మి, శ్రీమన్నారాయణ, శేఖర్, విజయ, మాధవ్ రావు, రాజేశ్వరి, వెంకటేష్, సింహాచలం, రాము, జైరాం, సాయి, ప్రసాద్ , మున్నా, కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

పాల్గొన్న బి.ఆర్.ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ లో శనివారం వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జ్యోతి నగర్ ,వెంకటరెడ్డి నగర్ లో వినాయకుడి మండపాల వద్ద హెూమం, భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో బి.ఆర్.ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అన్నసమరాధనను ప్రారంభించారు. పలు కాలనీ నుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. వేల మంది హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. సీతామహాలక్ష్మీ, మాధవ్ రావు, శేఖర, వెంకటేష్, గణేష్, జైరాం, ఢిల్లీ, సాయి, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

అంగన్వాడీ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్వాడీ ఆయమ్మ భర్త బాబు మరణించడంతో వారి కుటుంబానికి అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. అనంతరం రూ.15 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చిరంజీవి అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి వీణకుమారి అనురాధ సత్య భాగ్య మంజుల లక్ష్మి బాచపల్లి పాల్గొన్నారు.

పరిశ్రమలో పీసీబీ తనిఖీలు

నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం పారిశ్రామిక వాడలోని శ్రీ హర్ష ఆర్గానిక్ పరిశ్రమలో పీసీబీ అధికారులు శనివారం స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టారు. పలు శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ మాట్లాడుతూ శాంపిల్స్ నమూనాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

కుల రహిత సమాజం కోసం పోరాడుదాం

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం సురేష్

నవతెలంగాణ సంగారెడ్డి



కుల రహిత సమాజం కోసం పోరాడుదామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ అన్నారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాల అవుతున్న సందర్భంగా పట్టణంలోని ఉమెన్స్ జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రశాంతి మాట్లాడుతూ 150 ఏళ్లకు ముందే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి జ్యోతిరావు పూలే చేసిన కృషిని ముందుకు తీసుకుపోవాలన్నారు. కష్టజీవులు పీడిత ప్రజలు మధ్య ఐక్యత, కుల నిర్మూలన జరగాలని ప్రజలకు విద్య, వైద్యం అందాలన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే కుల నిర్మూలనకై ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. మనుషులందరూ సమానమని, దోపిడీ వ్యవస్థ రద్దు కోసం పోరాటం చేశారని ఆయన ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు సమీ, సిద్దేశ్వర్, శ్రీనిధి, మల్లేశ్వరి, శైలజ, మేఘమాల, అర్చన, నవ్విన తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ - పటాన్ చెరు

బ్రాహ్మణుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో పటాన్ చెరు, రామచంద్రాపురం బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మూడు రోజుల తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షల కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రస్థాయి చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్ష సభలకు పటాన్ చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలోనూ పేద బ్రాహ్మణులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని వేద బ్రాహ్మణులను కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి దంపతులు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెస్ స్వామినాథన్ మరణం దేశానికి తీరని లోటు

నవతెలంగాణ-కొండాపూర్



భారత హరిత విప్లవ సారథి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.రాజయ్య, బి.యాదవరెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్.ఎస్.స్వామినాథన్ చిత్రపటానికి శనివారం కొండాపూర్ మండల కేంద్రంలోని సీపీఎం ఆఫీసులో పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకువచ్చి దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి లెహక మండల కార్యదర్శి జి వెంకటేశం రైతులు చంద్రయ్య లేకతలి మల్లేశం గౌడ్ మొగులయ్య అమృతమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి శేకాపూర్‌లో షేక్ షాబుద్దీన్ దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ జహీరాబాద్





జిల్లాలోనే పేరుగాంచిన హజరత్ షేక్ షాబుద్దీన్ దర్గా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు ఖీజార్ యాఫాయి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ జహీరాబాద్ మండల పరిధిలోని శేకాపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచి చరిత్రాత్మక నేపథ్యం కలిగిన హాజరత్ శేక్ శహబొద్దిన్ తుర్కీ షేకన్ షాహిద్ 673 వ జాతర ఉత్సవాలు నేటి నుంచి రెండు రోజుల పాటు ప్రారంభమవుతాయని ఉర్స్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ చష్మోద్దీన్ తెలిపారు, జాతర నిర్వాహక బాధ్యులు ఖిజర్ యఫై తెలిపిన వివరాల ప్రకారం నేడు రాత్రి 8 గంటలకు గ్రామంలోని పోలీస్ పటేల్, మాలి పటేల్ ఇంటి నుండి సర్కారీ గంధం బయలుదేరి దర్గాకు చేరుకున్న అనంతరం దట్టి, చదర్ సమర్పించి సర్కారీ గ్రంధం శేక్ శహబొద్దిన్ పేరిట సలంతో సమర్పిస్తారని, రెండవ రోజు సోమవారం నాడు రాత్రి 8 గంటలకు హైదరాబాద్ మహానగరంలోని మక్త ఖైరతాబాద్, మెహెదిపట్నం, గ్రామ యువకుల ఆధ్వర్యంలో గ్రంధాలు భక్తి శ్రద్దల మధ్య దర్గాకు చేరుకొంటుందని అన్నారు. జాతర కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆనగా నేడు రాత్రి 9 గంటల నుంచి ప్రముఖ ఆసియా ఖండంలోనే ప్రసిద్ధిగాంచిన ఖవ్వాల్దార్లు కావాలి కళాకారులు ముజ్జబా అజీజ్ నాజ ముంబై మహారాష్ట్ర ఉత్తర భారత దేశం, అనిస్ నవాబ్ ఢిల్లీ ఉత్తర భారతదేశంల మధ్య రసవత్తరంగా పోటీ ఉంటుందని, రెండవ రోజు రాత్రి 9 గంటలకు ప్రపంచంలోనే ఖవ్వాలి బాద్షాగా పేరుగాంచిన విధ్వంస ఖవ్వాల్ రాయీస్ అనిస్ సాబ్రీ ఉత్తర్ ప్రదేశ్, అనిస్ నవాబ్ ఖవ్వాల్ మధ్యలో హెూరాహెూరీగా సాగుతుందని, మూడు రోజుల పాటు జరిగే జాతరలో బయటి నుంచి వచ్చే భక్తులు, వీక్షకుల కోసం అన్నదాన కార్యక్రమం ఉందని, జాతరలో మహారాష్ట్ర ముంబై, పూణే, ఔరంగబాద్, ఉస్మానాబాద్, ఉద్గిర్, షోలపూర్, కర్ణాటకలోని చించొలి, గుల్బర్గా, బాల్కి, బీదర్, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరం, జహీరాబాద్, కోహిర్, సంగారెడ్డి, తాండూర్, సదాశివపేట తో పాటు గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు కులమతాలకు అతీతంగా ప్రజలు పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు, రెండు రోజుల పాటు జియారత్ కొనసాగుతుందని, హాజరత్ శేక్ శహబొద్దిన్ ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, తుర్కీ దేశం నుండి బయలుదేరి శాంతి కొరకు పోరాటాలు చేస్తూ యుద్ధంలో పోరాడుతూ తల భాగం శేకపూర్ గ్రామంలో ఉందని, మిగతా శరీరభాగం కోహిర్ గ్రామంలో ఉందని చరిత్రకారులు తెలుపుతారు. మంగళవారం నాడు ఉదయం 6 గంటల నుండి అన్నదానం కార్యక్రమం ఉంటుందని, భక్తులందరూ తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని ఉర్స్ నిర్వాహక బాధ్యులు ఖిజర్ యఫై కోరారు. పురుషులో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టారు.

పొర్లు దండాలు తీసి అంగన్వాడీల నిరసన

నవ తెలంగాణ-నర్సాపూర్



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్లు, ఆయాలు చేపడుతున్న సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయావరణలో సమ్మె చేస్తున్న స్థలం వద్ద పొర్లు దండాలు తీస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, అంగన్వాడి టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు.

నాగ్సన్‌పల్లి పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-పాపన్నపేట



పాపన్నపేటమండల పరిధిలోని నాగసన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా జడ్జీలు శ్రీమతి రీటా లాల్ చంద్, శ్రీమతి కల్పన ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై, సైబర్ నేరాలపై, బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలను, మొబైల్‌ని అతిగా వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికలపై జరిగే వేధింపులను ధైర్యంగా ఎదుర్కోవాలని ఒకవేళ అవసరమైతే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి, సైబర్ నేరాల విషయంలో 1930 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్, భరోసా, కార్పెట్ ఎన్జీవో బృందము, పాపన్నపేట ఎస్ఐ మైపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకిషన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, నర్సింలు, బాలరాజు, బాలనర్సయ్య, బాబర్, రేఖలు పాల్గొన్నారు.


విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు కుంటలో పడి లైన్మెన్ మృతి



నవ తెలంగాణ-టేక్మాల్

11 కేవీ వైరును సరి చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి కొరంపల్లి లైన్మెన్ మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం దన్నూరం ఈశ్వరుని కుంటలో శనివారం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దన్నురా గ్రామ శివారులో తెగిపోయిన వైరును సరిచేసేందుకు లైన్‌మెన్ బేతయ్య (52) మరో ఇద్దరితో కలిసి వెళ్లి తెగిన వైరును మరమ్మతులకోసం తీసుకురావడానికి కుంటలోకి దిగాడు. అనుకోకుండా ప్రమాదవశాత్తు అందులోనే పడిపోవడంతో ఈ విషయాన్ని గ్రామస్థులు టేక్మాల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న టేక్మాల్ పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో రెండు గంటల సేపు గాలించగా, కుంట అడుగు భాగాన బెతయ్య మృతదేహం లభించడంతో తెప్పల సహాయంతో గజ ఈతగాళ్లు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న టేక్మాల్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విధుల్లో భాగంగా ప్రమాదవశాత్తు మృతి చెందిన బేతయ్య కుటుంబాన్ని విద్యుత్ శాఖ తరపున ఆదుకుంటామని టేక్మాల్ ఏఈ తెలిపారు.

ఘనంగా ఏకలవ్య జయంతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శనివారం ఏకలవ్య జయంతి సందర్భంగా ఎరుకల ఏకలవ్య మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఏకలవ్య జెండాను కొత్త బస్టాప్ వద్ద ఆవిష్కరించారు. జై ఎరుకల జై జై ఎరుకల జై కుర్రు జై జై కుర్రు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఎరుకల ఏకలవ్య కులస్తులకు ఎంపవర్మెంట్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ఎరుకల కులస్తులందరికీ అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణ చేయాలని, దళితబంధు మాదిరిగానే ఎరుకల ఏకలవ్య బంధు ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టి కులం అంటే అధిక ఉద్యోగాలు సంక్షేమ పథకాలు బంజారాలకు (లంబాడీలకే) చెందుతున్నాయన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించి ఇవ్వాలన్నారు. మా కులవృత్తులు చేస్తామంటే తట్టలల్లుడు, బుట్టలు అల్లుడు, శాటలు , అల్లడం లేదన్నారు. కనీసం పందులను పెంచుకుందామంటే అది కూడా కనుమరుగైన అన్నారు. ఏ విధంగానైనా ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రధాన కార్యదర్శి నర్సింలు, సలహాదారుడు పోచయ్య, గౌరవ అధ్యక్షుడు పరశురాములు,కోశాధికారి ఎల్లయ్య,నర్సింలు,భాస్కర్, శ్రీకాంత్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.


వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి



నవ తెలంగాణ-టేక్మాల్

వరిలో సస్యరక్షణ చర్యలు చేపడితే అగ్గి తెగులు నివారణ చేపట్టవచ్చని వ్యవసాయాధికారి రాంప్రసాద్ సూచించారు. శనివారం మండల పరిధిలోని బోడుమెట్పల్లి గ్రామంలోని గొల్ల విట్టల్ వ్యవసాయ వరి పంటను పరిశీలించి అగ్గి తెగులు సోకిందని చెప్పారు. తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలి




తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం మున్సిపల్‌లోని ఒకటో వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు వేయడంలో ఆలస్యంతో తమకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు చైర్మన్‌కు తెలిపారు. దాంతో పనులను ఇంకా ఎందుకు మొదలు పెట్టలేదని త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలంటూ కాంట్రాక్టర్‌కు ఫోన్లో సూచించారు. అలాగే వీధులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత అని ప్రజలకు తెలిపారు. వీధులలో ఎక్కడ చెత్తాచెదారం వేయకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. చెట్లు పెరగడంతో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం వచ్చే పరిస్థితి ఉందని తెలపడంతో ప్రమాద నివారణ కోసం మరమ్మత్తు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని చైర్మెన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్య లింగంతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

కుల ఆదాయ సర్టిఫికెట్ల జారీలో అధికారుల అలసత్వం

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- ఓయూ టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీమరి సాయి సమ్మర్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ /మనోహరాబాద్

కుల, ఆదాయ నివాస సర్టిఫికెట్ల జారీలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తూ ఉండడంతో పై చదువులకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారికి వెంటనే సర్టిఫికెట్లను జారీ చేయాలని ఓయూ రాష్ట్ర టిఎస్ఎఫ్ కార్యదర్శి బీమరి సాయి సమ్మర్ కోరారు. శనివారం తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జయచంద్రారెడ్డికి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సర్టిఫికెట్లను త్వరగా జారీ చేసే విధంగా చూడాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం 2023-24 కుగాను ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశ పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఉన్నత ర్యాంకులు సాధించి, తెలంగాణలో పలు యూనివర్సిటీలలో ప్రవేశాలకు సిద్ధమయ్యారని అన్నారు. అయితే రాబోయే రెండు, మూడు నెలలో జరుగునున్న ఎన్నికల నేపథ్యంలో మీసేవ మరియు తహసిల్దారు సిబ్బంది మొత్తం ఓటరు నమోదు ప్రక్రియలో నిమగ్నం కావడం వలన ఉన్నత విద్య కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు కులం, ఆదాయం, నివాసం, ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడంలో చాలా అలసత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే మీసేవలో తో పాటు తహసీల్దార్ కార్యాలయంలో పెద్ద ఎత్తున దరఖాస్తులు పేరుకుపోయినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై పై అధికారులు పట్టించుకోవడం లేదని, ఉన్నతర్యాంకులు సాధించిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే కులం, ఆదాయం, నివాసం ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని సాయి సమ్మర్ కోరారు.

కల్వకుంటలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా అంటరానితనం కుల వివక్ష హొటలలో రెండు గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశంలో ఆటంకాలు, సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జైపాల్ రెడ్డి, కార్యదర్శి కవిత, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్ల మానవహారం

- పాల్గొన్న సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు









నవతెలంగాణ-మెదక్

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి రాందాస్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం మాట్లాడుతూ ఆశా వర్కర్లలకు పారితోషికాలు కాకుండా, ఫిక్స్ జీతం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ జీతం ఇవ్వకుండా పారితోషికాలు కేవలం రూ. 9,750లు మాత్రమే కొద్దిమందికే పనిని బట్టి ఇస్తూ, ఆశాలతో బండెడు చాకిరి చేయించుకుంటుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఆశాలకు పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం, వెయిటేజీ మార్కులు నిర్ణయం చేయాలని, మట్టి ఖర్చులు రూ.50వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆశాల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకులు స్వప్న, రాణి, పద్మ ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

తమ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం ఏడవ రోజుకు చేరింది. ఆశా వర్కర్లకు మద్దతుగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం మండల కేంద్రం కొల్చారంలో మెదక్ నర్సాపూర్ జాతీయ రహదారిపై ఆశా వర్కర్లతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. గౌరవ వేతనం కాకుండా కనీస వేతనాలను చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు గీత, సబిత, లక్ష్మీ, రాములమ్మ, సంశీల, రాణి, రమ్య, నాశమ్మ కవిత, విజయ, నవనీత, చంద్రకళ, నాగమణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో ఆశా వర్కర్లు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ ఆశ వర్కర్లు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 6 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఆశా వర్కర్లలకు పారితోషికాలు కాకుండా, ఫిక్స్ జీతం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరించడం సరికాదన్నారు. ఆశలకు ఫిక్స్ జీతం ఇవ్వకుండా పారితోషికాలు కేవలం రూ. 9,750/-లు మాత్రమే కొద్దిమందికే పనిని బట్టి ఇస్తూ, ఆశాలతో బండెడు చాకిరి చేయించుకుంటున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున ఆశాలకు పారితోషికాలను రూ.18,000/- లకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు,ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు, మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసంత, శ్యామల, రాజియా, కలమ్మ, పద్మ, కరుణ, సుకన్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శనివారం శివంపేట మండల కేంద్రంలో తూప్రాన్, నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఆశా వర్కర్లు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రేణుక, గోపమ్మ, వెంకటలక్ష్మీ, అనూష, కృష్ణవేణి, సునంద, పద్మ, కృష్ణవేణి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- అక్టోబర్ 5న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి
- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కడారి నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్

గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 5న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కడారి నర్సమ్మ పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా కేవల్ కిషన్ భవన్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కె.నర్సమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు 34 రోజులుగా నిరవధిక సమ్మె చేయడం జరిగిందన్నారు. సమ్మెలో పోరాటాలను అనేక వినూత రీతిలో ఉధృతం చేయడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయంగా చర్చలకు పిలిచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, సీఎం సమస్యలు పరిష్కరిస్తారని సమ్మె విరమించాలని చెప్పడం జరిగిందన్నారు. మంత్రి హామీ మేరకు జేఏసీ నాయకత్వంలో సమ్మె విరమించడం జరిగిందన్నారు. కానీ 15 రోజుల తర్వాత కేవలం మూడు డిమాండ్లనే పరిష్కరిస్తామని మిగతా డిమాండ్ పరిష్కారం చేయలేనని మంత్రి స్వయంగా 50 వేల మంది సిబ్బందిని మోసం చేశారన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల అనేక సందర్భాలుగా మెరుగైన వేతనాలను చెల్లిస్తానని దళిత ఇంపార్టుమెంటులో సభలో మాట ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచి రెండు దఫాలుగా వేతనాలు పెంచినప్పటికీ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెంచలేదన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి ఇంతవరకు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు. యూనియన్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకత్వంలో మరోసారిదశల వారిగా ఆందోళన పోరాటాలు చేసి రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితాన్ని ప్రజలకు తెలపాలని ప్రభుత్వంపై పోరాటానికి అక్టోబర్ 5వ తేదీన నిర్వహించే ఛలో హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఆసీఫ్, నాయకులు స్వామి, రమేష్, రాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతులు ఆపొద్దు

నవతెలంగాణ-చేగుంట



2010 కన్నా ముందు సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రతిపాదికన పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. సురేష్ అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందుటకు టెట్ 2 ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం పదోన్నతి పొందబోయే సీనియర్ ఎస్జీటి ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయిందన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ ఇంతవరకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం వలన ఇప్పటికిప్పుడు సీనియర్ ఎస్ జీ టి ఉపాధ్యాయులు టెట్ 2 ఉత్తీర్ణత సాధించలేరు కాబట్టి 2010 కన్నా ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించుటకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఆర్టిఈ చట్టం వచ్చింది 2009లో అని, 2010 కంటే ముందు టెట్ తప్పనిసరి అని ఆర్ టి ఇ చట్టంలో లేదన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులే తమ తరగతి గదులను శుభ్రం చేసుకుంటున్నారని, కావున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికుల నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, తపస్ రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్ ఆర్.వి.రామారావు, తపస్ చేగుంట, మసాయి పేట మండలల అధ్యక్షులు రావుల వెంకటేష్, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం ముఖ్యం

- మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉండే విధంగా సిబ్బంది ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్‌పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, మెడికల్ ఆఫీసర్ బాలనర్సయ్య, డాక్టర్ అఖిల, డాక్టర్ పద్మకుమారి, డాక్టర్ పాల్గుని, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, రేణుక, శ్యామల, దుర్గా రెడ్డి, ఆశా వర్కర్లు జ్యోతి, ఎల్లమ్మ, జయమ్మ, ఫాతిమా నాయకులు సత్తార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల బూత్ కమిటీల శక్తి కేంద్రాల వెరిఫికేషన్

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పాపన్న గారి వేణుగోపాల్ అధ్యక్షతన మండల బూత్ కమిటీల శక్తి కేంద్రాల వెరిఫికేషన్ విస్తరణకు ప్రవీణ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బూతు శ్వాసక్తి కరుణ మండల కమిటీ వెరిఫికేషన్ బూత్ కమిటీల వెరిఫికేషన్ శక్తి కేంద్రాల వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రవీణ్ యాదవ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు యాదగిరి సాయిలు లింగం గణేష్ మహేందర్ సత్యనారాయణ సురేష్ ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీను నాయక్ మండల ప్రధాన కార్యదర్శి రాము కేంద్రం ఇన్చార్జి నాగేందర్ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన నర్సారెడ్డి

నవతెలంగాణ-మర్కుక్ : కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి తండ్రి ర్యాకం ముత్యాలు (68) అనారోగ్యంతో మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావులు వేర్వేరుగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, రైతు బంధు సమితి గ్రామాధ్యక్షులు జాలని బాలనర్సయ్య కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్, గుర్రాల నర్సింలు, పత్తి నర్సింలు యాదవ్, వనం అంజనేయులు, ప్రవన్ కల్యాణ్, తదితరులున్నారు.

పాడి ఉత్పత్తులను పెంపొందించడమే లక్ష్యం

నవతెలంగాణ-నంగునూరు : పాడి ఉత్పత్తులను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విజయ పాల డైరీ రైతులను ప్రోత్సహిస్తుందని గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్‌లు అన్నారు. శనివారం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులకు పాల క్యాన్లను విజయ డైరీ సూపర్ వైజర్లు లింగం, రామస్వామిలతో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం విజయ పాల డైరీ రైతులకు పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీఎంసీ ఛైర్మన్ రాజు, రాజేందర్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు బైరి రాజు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు సతీష్, సంపత్, శ్రీహరి, సాయిలు, మల్లయ్య శ్రీనివాస్, వెంకటయ్య వెంకటేష్, మురళి, సదానందం, రాజయ్య, రజనీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు మంజీరా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి



నవ తెలంగాణ-గజ్వేల్ : మండలంలోని మంజీరా కాన్సెప్ట్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి పవన్ జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. వరంగల్‌లో ఆగస్టు 26,27 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పవన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహా రాష్ట్ర రాష్ట్రంలో షిరీడిలో అక్టోబరు 2 నుండి 6వ తేదీలలో జరిగే జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొంటాడని మంజీరా కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ అంబదాస్, ప్రిన్సిపల్ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుని తీర్చిదిద్దిన పి ఈ టి. యేసురాజును పాఠశాల తరపున ప్రత్యేకంగా అభినందించారు.

పట్టణ పారిశుధ్యానికి కృషి చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక : "స్వచ్ఛ తెలంగాణ- బంగారు తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా శనివారం 19వ వార్డు కౌన్సిలర్ ఇంగారి స్వప్న రాజిరెడ్డి చీపురు పట్టి వీధుల్ని శుభ్రం చేశారు. విఠలేశ్వర స్వామి దేవాలయం పరిసరాలలో నెలకొన్న పిచ్చి మొక్కలు గడ్డిని పారతో తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రులు, ఎంపీ, మున్సిపల్ చైంపర్సన్ సూచనల మేరకు పట్టణంలో వారం రోజులపాటు స్వచ్ఛత సేవ అన్న కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు ఇంటి ముందర, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనానికి మాత్రమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది, 19వ వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.

అక్టోబర్ 2న రామలింగారెడ్డి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-దుబ్బాక : పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం అక్టోబర్ 2న ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నామని బీఆర్ఎస్ చిట్టాపూర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు పెంటి కిషన్ నేత, బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు తెలిపారు. మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా రామలింగారెడ్డి విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, రామలింగారెడ్డి సతీమణి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత, రామలింగారెడ్డి కుమారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డిలు హాజరవుతున్నట్లు వెల్లడించారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, సోలిపేట రామలింగారెడ్డి అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

పొట్లపల్లిలో అన్నదానం

నవతెలంగాణ-హుస్నాబాద్ : హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదినోత్సం పురస్కరించుకొని శనివారం పొట్లపల్లి గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ సయ్యద్ సఖి బాబా, శ్యాంసుందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్‌లో ఇటీవల దార్న శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు, మృతిని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం 50 కేజీల బియ్యం 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ పున్న లావణ్య సది, వడ్డేపల్లి రమణ, పోగుల దేవకిషన్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన పిఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-తొగుట



సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టారు పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి . శనివారం మండల పరిధిలోని గుడికందుల పాఠశాల నుంచి ఘనపూర్ వెళ్లే రోడ్డు వర్షాలకు ధ్వంసమైందని గ్రామస్తులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చైర్మన్ మరమ్మత్తులు చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడికందుల గ్రామం నుంచి ఘనపూర్ రోడ్డు వైపు నిత్యం అనేక వాహనాలు తిరుగుతాయని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారి ప్రయాణికులకు ఇబ్బంది కావడంతో గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వెంటనే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో తాత్కాలిక రోడ్డును వేసినట్లు తెలిపారు. రోడ్డు విషయమై మెదక్ పార్లమెంట్ సభ్యులు, దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి వివరించి వారి సహకారంతో త్వరలో ఈ రోడ్డును సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగనిగళ్ళ మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లచ్చ పేటలో పేలిన కుక్కర్, తప్పిన ప్రాణాపాయం

నవ తెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట పదో వార్డులో నివసిస్తున్న భైరగొని భార్గవి రమేష్ గౌడ్ ఇంట్లో శనివారం ఉదయం వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు కుక్కర్ పేలింది. కుక్కర్ పేలిన సమయంలో దగ్గరలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. బాధితురాలు భార్గవి మాట్లాడుతూ, మూడేళ్ల క్రితం సిద్దిపేటలోని ఓ షాపులో కొనుగోలు చేసిన ప్రెస్టేజ్ కంపెనీ కుక్కర్‌లో రోజు మాదిరిగానే పప్పును ఉడకపెట్టడానికి గ్యాస్ స్టవ్‌పై పెట్టామని, అకస్మాత్తుగా పేలిన శబ్దం రావడంతో వచ్చి చూసేసరికి కుక్కర్ తో పాటు గ్యాస్ స్టవ్ బర్నల్ ధ్వంసం అయినట్లు గృహిణి భార్గవి చెప్పారు. గదంతా చెల్లాచెదురుగా ముక్కలు పడి ఉన్నాయని తెలిపారు. ఘటనా స్థలానికి దూరంగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది.

ఆరవ రోజు నల్ల బ్యాడ్జీలతో ఆశాల నిరసన



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందర రామక్కపేట, తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆశాలు చేస్తున్న సమ్మెలో భాగంగా 6వ రోజైన శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు.పెరుగుతున్న ధరలకనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని విరమించుకుని సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు శ్యామల, మంజుల, శారద, అనిత, బాబాయ్, చంద్రకళ, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో బోలెడు లాభాలు

జెడ్పీ చెర్‌పర్సన్ రోజా శర్మ

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



పోషక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. జిల్లా పోషణ మాసం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం సిద్దిపేట ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పోషక ఆహారం రోజువారిగా తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా జీవించడంతోపాటు ఆనందంగా ఉండవచ్చన్నారు. అందరూ పోషక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్య తెలంగాణను తయారు చేసుకోవచ్చని సూచించారు. పోషక ఆహారం వలన బాలింతలకు గర్భవతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అనవసర అపోహలకు తావివ్వకుండా మంచి పోషక ఆహారాలను తీసుకోవాలన్నారు. ప్రధానంగా విద్యార్థినీలు కిషోర్ బాలికలు చక్కని పోషక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటూ మంచి చదువులు చదువుకోవచ్చన్నారు. మంచి ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. అంతకుముందు అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో పిడి రాంగోపాల్ రెడ్డి, ఏసిడిపిఓ రమాదేవి, స్థానిక కౌన్సిలర్ కవిత, సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన సమయంలో విషాదం

నవతెలంగాణ-మిరుదొడ్డి



వినాయక నిమజ్జన సమయంలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో నిమజ్జనానికి వెళ్లిన యువకుడు గల్లంతై మృత్యువాత పడ్డాడు. మండలంలోని చెప్యాల గ్రామానికి చెందిన శ్రీకాంత్ (32) కుమ్మరి కుంట చెరువులో గల్లీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనానికి వెళ్లడం జరిగిందన్నారు. నిమజ్జనం అనంతరం యూత్ సభ్యులు ఒడ్డుకు చేరుకొని గమనించడంతో శ్రీకాంత్ కనిపించకపోవడంతో వెంటనే చెరువులో వెతికినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. వెంటనే స్థానికులతో పాటు పోలీసులకు యూత్ సభ్యులు సమాచారాన్ని అందజేశారు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు శ్రీకాంత్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీకాంత్ ఆచూకీ లభించకపోవడంతో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టి శ్రీకాంత్ మృతదేహాన్ని వెలికి తీశారు. శ్రీకాంత్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య సంవత్సరంలోపు వయసు కొడుకు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మిరుదొడ్డి మండలం చెప్యాల గ్రామంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన కంది శ్రీకాంత్ కుటుంబాన్ని ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంటమండల అధ్యక్షుడు దేవరాజు గ్రామస్తులు అంజిరెడ్డి నరసింహారెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాతూరులో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలో పాతూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు అధ్యక్షతన శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ తహశీల్దారు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ గ్రామంలో బాల్య వివాహాలు, బడిఈడు పిల్లలను వెట్టి చాకిరి చేయిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. వృద్దులైన తల్లిదండ్రులను సరంక్షించాల్సిన బాధ్యత వారసులపై ఉందన్నారు. అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింలు, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా డాక్టర్ పల్లవి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 22-పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు 3-పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు 18-పశువులకు సాధారణ చికిత్సలు 4-పశువులకు కృత్రిమ గర్భధారణ 26-దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ సందర్భవస్త్రంగా సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకొని గేదెలలో వచ్చే పలు రకాల వ్యాధులను నివారించుకోవాలని సూచించారు. ములుగు మండలం పశు వైద్య అధికారి డాక్టర్ పల్లవి మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను ఉపయోగించుకోవాలని పశువులలో వచ్చే జబ్బుల నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి నర్సింహారెడ్డి జెవివో బాబా ఖాజోద్దీన్ గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్ గోపాల మిత్రులు ఆంజనేయులు సురేష్ ప్రేమ్ కుమార్ పాడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని ఆశా వర్కర్ల నిరసన

- 6వ రోజు కొనసాగుతున్న ఆశాల సమ్మె.
- పారితోషకం మాకొద్దు, కనీస వేతనం కావాలి

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఆశా వర్కర్ల తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మోకాలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు చల్లారపు నీరజ మాట్లాడుతూ ఆశల సమ్మె ఆరవ రోజుకు చేరుకున్న సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు 28,000 మంది పనిచేస్తుంటే వారికి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా పారితోషకాల పేరుతో తక్కువ వేత్తనాలు ఇస్తున్నారని అది కూడా రెగ్యులర్గా అందించడంలో లోపం ఉందన్నారు. ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని ప్రభుత్వం గొప్పలు చెప్పి వారికి రూ.50 లక్షలు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పి నేటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు లాంటివి కల్పించాలని, పని భారం తగ్గించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వరలక్ష్మి, బాలమణి, విజయలక్ష్మి, లలిత, కవిత, సంతోష విజయపద్మ సంరక్ష యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తోగుట

అంటూ ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు చేస్తున్న నిరసన 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబెద్కర్ విగ్రహం వద్ద మానవ హారంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రభుత్వం పనికి తగ్గ పారితోషకం ఇస్తున్నామని చెప్పడం సరి కాదన్నారు. ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం పని చేస్తున్న ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇళ్లిల్లు తిరుగుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్య విషయం తెలుసుకొని వైద్య శాఖకు నివేదిక అందిస్తున్నామ న్నారు. గ్రామలల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణమే ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలన్నారు.





నవ తెలంగాణ-మిరు దొడ్డి

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఇస్తున్న పారతోషికం రూ.18 వేలు అందించాలని కార్యదర్శి అంజయ్య, ఆశా వర్కర్ల అధ్యక్షురాలు బాలమణి కోరారు. శనివారం నాటికి ఆశ వర్కర్ల సమ్మె 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆశలతో అదనంగా పనులు చేయిస్తూ వారిపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సరస్వతి కవిత మాలతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల వంటావార్పు





నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని కొనసాగుతున్న సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్స్ వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి అక్కడే భోజన కార్యక్రమాలను చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పద్మ అన్నారు. కార్యక్రమంలో టీచర్స్ లక్ష్మీ, కళావతి, అరుణ, అంజమ్మ రాజవ్వ, సరళ, కళవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అంగన్వాడీ ఉద్యోగులు ఆరోపించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసంత, అనిత, మాధవి, జ్యోతి, పద్మ, రేఖ, విజయ, రేణుక, మల్లవ్వ, బాలమని, దేవమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

20 ఆకారంలో నిల్చొని వినూత్న రీతిలో నిరసన

నవ తెలంగాణ-దుబ్బాక



తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట 20వ రోజు 20 సంఖ్య రూపంలో నిల్చొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మా మాట్లాడుతూ, అంగన్వాడి ఉద్యోగులతో చర్చలు జరిపి డిమాండ్లు నెరవేర్చాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తమ అంగన్వాడీలపై బెదిరింపులకు పాల్పడడం సరైందికాదన్నారు. సమ్మె విరమిస్తేనే చర్చలు జరుపుతామని ప్రభుత్వం అనడం ఇది పూర్తిగా నియంతృత్వమేనని విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ అనేక రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు రూ.5లక్షలు, టీచర్ కు రూ.10 లక్షలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు విజయ,నాగరాణి, సురేఖ,పద్మలత, మంజుల, స్వరూప, బాబయ్, లక్ష్మి, రమ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

- పెండింగ్ బిల్లులు పెంచిన వేతనాలు చెల్లించాలి

నవ తెలంగాణ-కొండపాక





తమ సమస్యలు పరిష్కరించి, పెంచిన రూ.2000 వేతనాలు చెల్లించాలని,పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని శనివారం 2వ రోజు యంఈఓ ఆఫీస్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి నీలారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జులై15న ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదన్నారు. ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నరన్నారు. పెండింగ్ బిల్లులు రాక దాదాపు 5,6 నెలల నుంచి ఇవ్వకపోవడంతో, కార్మికులు లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఇబ్బందులకు గురవుతున్నారు. మాటలకు పరిమితం తప్ప అమలు చేయడంలో విఫలమవుతున్నారన్నారు. బిల్లులు, కార్మికుల ఖాతాలో రూ.3 వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డులు, కార్మికులందరికీ రెండు జాతల దుస్తులు ఇవ్వాలని, వంట పాత్రలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న పోరాటానికి ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల కాస రమేష్, కవిత, ఉప్పలయ్య, పద్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దాసరి కళావతి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి జూలై నెలలో ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని అప్పటివరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, వెంకటవ్వ, సరిత, గంగ, చంద్రయ్య, భాగ్య, కనకయ్య, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలి

- రెవెన్యూ డివిజన్ సాధన దీక్షల్లో న్యాయవాదులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని చేర్యాల ప్రాంత న్యాయవాదులు ప్రభుత్వాన్ని కోరారు. చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 20వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో చేర్యాల ప్రాంత న్యాయవాదులు కూర్చున్నారు. వారికి జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్, కో చైర్మన్ ఆగం రెడ్డి కండువా వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గంగా, తాలూకా కేంద్రంగా ఉండి నేడు చిన్న మండలంగా కుదించబడి అస్తిత్వాన్ని కోల్పోయిందన్నారు. కొన్ని మండలాలు హుస్నాబాద్, సిద్దిపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో కలిపి ఈ ప్రాంతాన్ని ముక్కలు చెక్కలు చేయడంతో ఎంతో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షను, ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ గుర్తించి వెంటనే రెవెన్యూ డివిజన్ ప్రకటన చేసి జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ సాధించేంతవరకు జేఏసీ నిర్వహిస్తున్న ఉద్యమానికి ముందుంటామని తెలిపారు. ఈ దీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్, ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్, సహాయ కార్యదర్శి పర్వతం రాములు, కోశాధికారి పొన్నం సురేష్ కృష్ణ, ఈసీ మెంబర్ కాటం సురేందర్, సీనియర్ న్యాయవాది బూరుగు యాదగిరి, గాజుల రవీందర్, కుర్రి తిరుమలేష్ కుమార్, దాసరి ప్రశాంత్, కడింగుల సౌమ్య, మెరుగు రాజు కూర్చోగా వారికి సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, కొంగరి వెంకట్ మావో, ఈరి భూమయ్య, బండకింది అరుణ్ కుమార్, బిజ్జ రాము, పోతుగంటి ప్రసాద్, మేరిండ్ల శ్రీనివాస్, దండ్యాల వెంకటరెడ్డి, కొంగరి వెంకట స్వామి, బోయిని మల్లేశం సంఘీభావం తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే పరమావధి
- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ 58వ జన్మదినోత్సవ వేడుకలను పట్టణంలోని బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో వేలాదిమంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, సర్పంచులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో సత్కరించారు. డప్పు చప్పులతో, టపాసులు కాలుస్తూ కోలాహలంగా వేడుకలు నిర్వహించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే సతీష్ కుమార్ షమితమ్మ దంపతులు హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అభిమానులు రక్తదాన శిబిరాలు, స్కూళ్లలో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం, వివిధ సామాజిక కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇటీవల హుస్నాబాద్ ఐటిసిని కూడా ప్రారంభించుకున్నామని అభివృద్ధి విషయంలో సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్‌కు, హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాగిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగ మదన్మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తోడేటి రమేష్, వంగ విజయలక్ష్మి, దుంద్ర భారతి జనార్ధన్, పోలవేనీ లత సంపత్ పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవాన్ని విస్మరిస్తున్న తహసిల్దార్లు

నామ మాత్రంగా కిందిస్థాయి సిబ్బందితో అవగాహన

నవతెలంగాణ-మద్దూరు



ప్రతి నెల చివరి రోజు మండలంలోని ఒక దళితవాడలో పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా మద్దూరు,దూల్మిట్ట మెజిస్ట్రేట్ తహసిల్దార్లు పౌర హక్కుల దినోత్సవాలకు హాజరు కాకుండా తమ కార్యాలయాలకే పరిమితమై కార్యాలయంలోని కిందిస్థాయి సిబ్బందిని పౌర హక్కుల దినోత్సవంపై ప్రజలకు అవగాహన కల్పించేదుకు పంపించడం విడ్డూరంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. పౌరుల హక్కులకు ఎవరు ఎలాంటి భంగం కలిగించకుండా ఉండాలంటే మండల ఉన్నత స్థాయి అధికారులు వచ్చి ప్రజలకు అవగాహన కల్పిస్తే బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతినెల చివరి రోజున జరిగే పౌర హక్కుల దినోత్సవం మండల స్థాయి అధికారులు హాజరయ్యే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ విజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజు హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆనారోగ్యంతో పంచాయతీ కార్మికుడి మృతి

దహన సంస్కరాలకు గ్రామ పంచాయతీ రూ.10 వేలు అందజేత

నవతెలంగాణ-బెజ్జంకి





మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న దర్శనం లాలు (35)గత కొద్ది ఆనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. మృతుని దహన సంస్కరాల నిమిత్తం గ్రామ పంచాయతీ అధ్వర్యంలో రూ.10 వేల నగదును సర్పంచ్ టేకు తిరుపతి, ఎంపీఓ విష్ణువర్ధన్ మృతుని కుటుంబ సభ్యులకు సహాయంగా అందజేశారు. మృతుని బార్య సారవ్వ, కుమార్తె సంజన, కుమారుడు సంపత్ ఉన్నారు. మండలంలోని అయా గ్రామాల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్చి భరోసా ఇచ్చారు.

కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే రసమయి

నిరుపేద కుటుంబానికి చెందిన దర్శనం లాలు మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతుని గృహన్ని సందర్శించారు. తనవంతు సహాయంగా మృతుని కుటుంబాని ఆర్థిక సహాయమందజేశారు. పంచాయతీ పాలకవర్గం సభ్యులు మృతుని కుటుంబానికి అండగా నిలువాలని ఎమ్మెల్యే సూచించారు.

మానవత్వం చాటిన గ్రామస్తులు

పంచాయతీ కార్మికుడిగా తనదైన శైలిలో పనిచేస్తూ గ్రామస్తుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న లాలు మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుని కుటుంబానికి తమ వంతుగా ఆర్థికంగా చేయూతను అందించడానికి ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటారు. గ్రామస్తులు సహాయంగా అందజేసిన నగదును మృతుని కుమార్తె భవిష్యత్తుకు ఉపయోగపడేవిధంగా వినియోగించనున్నట్లు సర్పంచ్ టేకు తిరుపతి తెలిపారు.

మల్లన్న సాగర్ అవసరాలకు పోను మిగిలిన భూమిని ఇవ్వాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన రైతులు

నవతెలంగాణ-తొగుట



మల్లన్న సాగర్ అవసరాలకు పోను మిగిలిన భూమిని మాకే ఇవ్వాలని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన 373/3 సర్వే నెంబరులో గల 6 ఎకరాల 13 గుంటల వ్యవసాయ భూమిలో తుక్కాపూర్ గ్రామం కోసం అధికారులు స్మశాన వాటిక నిర్మాణం చేయడం వల్ల సమస్య ఉత్పన్నమయింది. ఎల్లా రెడ్డిపేట గ్రామానికి చెందిన రైతులు సిరినేని బాల వ్వ కుమారులు తిరుపతి రెడ్డి, భూపతి రెడ్డిలు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వంత భూమిని మల్లన్నసాగర్ నిర్మాణం కోసం ప్రభుత్వం బలవంతంగా తీసుకుందన్నారు. అట్టి భూమిలో పంపు హౌజ్, కెనాల్ నిర్మాణం చేసిందని తెలిపారు. అందులో మిగులు భూమిలో తుక్కాపూర్ గ్రామ అవసర నిమిత్తం స్మశాన వాటిక నిర్మాణం చేస్తున్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు అవసరాలు పోను స్వంత భూమి రైతులమైన తమకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అట్టి మిగులు భూమి పరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఇప్పటికైన ప్రభుత్వం తమకు ఇచ్చే పరిహారంలో తగ్గించి ఇవ్వాలని కోరారు. కానీ తమ గ్రామానికి సంబంధించిన భూమిలో పక్క గ్రామం తుక్కాపూర్ గ్రామానికి ఇవ్వడం సరి కాదన్నారు.

ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని మర్మముల సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల గ్రామంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశు రాములు గౌడ్, ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డుకు ఈ కేవైసీ చేసేందుకు ఉచితంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కేవైసీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కేవైసీ నిర్వాహకులు మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంద సుమన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

తోర్నాల ఏఆర్ఎస్‌ను సందర్శించిన దేశ్ ఫౌండే ఫీల్డ్ ఆఫీసర్లు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



మండల పరిధిలోని తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానాన్ని శనివారం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ చెందిన దేశ్‌పాండే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ లోని ఫీల్డ్ ఆఫీసర్‌లు సందర్శించారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ ఎస్ శ్రీదేవి మాట్లాడుతూ మూడు రాష్ట్రాలకు చెందిన ఫీల్డ్ ఆఫీసర్లు వ్యవసాయ పంటలలో స్థిరమైన పద్ధతులపై శిక్షణ మరియు క్షేత్ర సందర్శన చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పత్తి పంట సాగులో ఉత్తమ పద్ధతులు, నీటి నిర్వహణ , సహజ వనరుల , నేల ఆరోగ్యం, పోషకాల వాటి నివారణలు గురించి వివరించడం జరిగిందన్నారు. అధిక సాంద్రత కలిగిన పత్తిని నాటడం వల్ల పంట త్వరగా పక్వానికి రావడం, గులాబీ రంగు పురుగు బారిన పడకుండా ఉంటుందని మరియు రాబోయే సీజన్‌లో రెండవ పంటను చేపట్టవచ్చని అవగాహన కలిగించారు. శాస్త్రవేత్తలు రమాదేవి ,పల్లవి, ఉమారాణి , శ్వేత తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

మహాత్మ గాంధీ కలలు కన్న స్వచ్ఛమైన భారత దేశం కోసం ప్రతి ఒక్కరూ సుమారు 200 గంటల సమయాన్ని శ్రమధానానికి కేటాయించాలని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల సూచించారు.శనివారం మండల కేంద్రంలోని విద్యానికేతన్ పాఠశాల అధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ అవగాహన ర్యాలీలో సర్పంచ్ మంజుల, వార్డ్ సభ్యుడు లింగాల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది హాజరై స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.విద్యానికేతన్ పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ



నవతెలంగాణ వర్గల్

మండలంలోని గౌరారం గ్రామంలో రానున్న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో గౌరారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎస్.కె సద్దాం హుస్సేన్ విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి, పేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో వర్గల్ మండల వైస్ ఎంపీపీ కడపల బాల్ రెడ్డి, వర్గల్ మండల బి ఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ నగరం కనకరాజు గౌడ్, గ్రామ సర్పంచ్ వినోద నర్సింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరేష్, అశోక్, సురేష్,పరుశరాములు, మధు, భాస్కర్,శ్రీశైలం, పి నరేష్,చరణ్,బాబు,దేవేందర్ రెడ్డి, చైతన్య, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవశక్తి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



నవ తెలంగాణ- దుబ్బాక

వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 1 వ వార్డులో నవశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దుబ్బాక పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను ఎమ్మెల్యే రఘునందన్ రావు సందర్శించారు.నవశక్తి యువజన సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-మర్కుక్

మత్స్య కారుల,ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని నర్సన్నపేట సర్పంచ్ కానుగంటి మాధవి రాజి రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని నర్సన్నపేట చెక్ డ్యాం లో 30 వేల చేపలను ముదిరాజు సంఘం నాయకులతో కలసి వారు వదిలారు. కార్యక్రమంలో మత్స్య శాఖ సిబ్బంది ఆశోక్, ముదిరాజు నాయకులు పెంటయ్య, బాలయ్య, నర్సయ్య, నవీన్, ప్రశాంత్, నర్సింలు, రాజు, అర్జున్, మహేష్, తదితరులున్నారు.

గురువన్నపేటలో పౌర హక్కుల దినోత్సవం



నవ తెలంగాణ కొమురవెల్లి

పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ బాబు, బి ఆర్ ఎస్ నాయకులు వైనాల పరుశురాములు తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజనం కార్మికులకు పెంచిన వేతనం అమలు చేయాలి

ఐఓసీ కార్యాలయం వద్ద ధర్నా

నవ తెలంగాణ- గజ్వేల్



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన రెండు వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో మూడు రోజులుగా సమ్మె నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గజ్వేల్ పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికులు ఐఓసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గడ ముత్యం రెడ్డి కి వినతి పత్రం అందజేశారు .ముత్యం రెడ్డి మాట్లాడుతూ సమస్యను డీఈవో దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాలలక్ష్మీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విధంగా వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడ్ల రేట్లు పెరగడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ అప్పుల పాలు కావడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వమే గుడ్లను సరఫరా చేయాలని, బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి బిల్లులు సంవత్సరం నుంచి పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కావడంలేదని, విద్యా సంవత్సరం చివర్లో పెరిగిన ఏరియల్ డబ్బులు బిల్లులు చేయడం లేదని అన్నారు. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు మోసపోవడం జరుగుతుందని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో పనిచేస్తున్న కార్మికులందరికీ న్యాయం చేయాలని వెంటనే ప్రభుత్వం పెంచిన జీతాలు, బిల్లులు విడుదల చేయాలని లేనిచో సమ్మె పోరాటంను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం నాయకులు వెంకట చారి, బాసయ్య, భాగ్యలక్ష్మి, లక్ష్మి ,కృష్ణవేణి ,అమృత, యాదమ్మ, రెహనా, వైష్ణవి, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఓటాబందీ గ్రామ సేవకుల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు

ఓటబందీ గ్రామ సేవకుల మద్దూరు మండల కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు ఆస రవి, జిల్లా కమిటీ సభ్యులు ముక్క అనిల్, విక్రమ్ యాదగిరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మద్దూరు మండల ఓటబంది అధ్యక్షుడు గా సింగారం చంద్రయ్య, ఉపాధ్యక్షుడు గండు పర్శరాములు, సెక్రటరీ చిలుముల ఎల్లయ్య, జనరల్ సెక్రెటరీ చిలుక నరసయ్య, కోశాధికారిగా అన్నేపు సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు సిరిమల బాలయ్య, గండు బాల సిద్ధు, కనకయ్య పాండు, బాలనర్సయ్య, లతో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఆస రవి మాట్లాడుతూ.. వి ఆర్ ఏ లను పాత పద్ధతి లనే కొనసాగించాలని 81, 85 జీవోలను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వి ఆర్ ఏ ల పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయన్నీ వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. ఓటబంది కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓటాబంది సభ్యులు గండు నరహరి, కనకయ్య బలసిద్దు, శ్రీహరి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు



నవ తెలంగాణ- గజ్వేల్

ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు సంగుపల్లి గ్రామంలో స్థల పరిశీలన చేశారు. వైద్య సబ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ సెంటర్ ను నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన చెప్పారు. సంగుపల్లి గ్రామంలో నిర్మాణం చేపట్టినట్లయితే 6 ,7 వార్డుల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య సేవల పట్ల మరింత శ్రద్ధ తీసుకుంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా మున్సిపల్ కేంద్రాల్లో బస్తీ దావఖానలు, సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలు విస్తృతం చేస్తుందన్నారు. ప్రజలకు కావలసిన అన్ని ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు తగిన సౌకర్యాలు ఉంటున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిలర్ రజిత గౌడ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత దేవాలయ హుండీ ఆదాయం రూ.2,20,347



నవ తెలంగాణ - సిద్దిపేట

శనివారం పరిశీలకులు కే రవి కుమార్, గ్రేడ్ వన్ కార్యనిర్వహణాధికారి, శరభేశ్వరస్వామి స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయ హుండీ ఆదాయం లెక్కించగా రూ.2,20,347 వచ్చాయని ఆలయ చైర్మెన్ మాంకాల నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత దేవాలయములో ఉన్న 5 హుండీలు ఆగస్టు 05 నుండి సెప్టెంబర్ 30 వరకు, 57 రోజులకుగాను వచ్చిన హుండీలు లెక్కింపు చేయగా, ఆలయానికి రూపాయలు2,20,347/ ఆదాయము వచ్చినవని, వెండి, బంగారు వస్తువుల మిశ్రమాలను తిరిగి హుండీలోనే పెటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గ్యాదగోని సత్యనారాయణ గౌడ్, చకిలం అమర్ నాథ్, కాముని ప్రభాకర్, కొమురవెల్లి కళ్యాణి, గరిపెల్లి సువర్ణ , ఎక్స్అఫిషియో సభ్యులు శాకం మధుసూధన్ శర్మ, ఆలయ పూజారి పి.రామకృష్ణ, సిబ్బంది శంకర్, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, మాతృ మండలి సభ్యులు, సిబ్బంది వాసు, సహ అర్చకులు ఇతర భక్తులు పాల్గొన్నారు.

హోంగార్డులకు నోటీసులు పంపిస్తారా?



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

వేతనం రాలేదని ప్రాణాలు కోల్పోయిన రవీందర్‌కు మద్దతుగా హోంగార్డులు నిరసన తెలిపితే వారికి నోటీసులు పంపించడం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి అద్దం పడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈర్ల మల్లేశం ముదిరాజ్ అన్నారు. శనివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరైన సమయానికి వేతనం రాలేదని ప్రాణాలు కోల్పోయిన రవీందర్‌కు మద్దతుగా హోంగార్డులో అందరు కలిసి నిరసన తెలిపినందుకు ప్రభుత్వం వారందరికీ 41 సి ఆర్ పి సి (ఎ) కింద నోటీసులు పంపిస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. హోంగార్డులకు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యనని అన్నారు.సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో హోంగార్డుల పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుగా ఉంటుందని హోంగార్డ్స్ కు ఏమైనా జరుగుతే మాత్రం ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి రోమాల బాబు, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బాబు అశోక్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేశ్ ,చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్, కొమ్మురాజు, స్థానిక నాయకులు అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల కోసమే పథకాలు



నవతెలంగాణ- దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కీములు ప్రజల కోసం కాదని కేవలం బిఆర్ఎస్ నాయకుల కోసమే అమలు చేస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ధ్వజమెత్తారు. రూ.1 లక్ష బీసీ బందు, రూ.3 లక్షల గృహలక్ష్మి పథకాలు అర్హులకు కాదని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకే అందిస్తున్నారని ఆరోపించారు.దుబ్బాక మండల పరిధిలోని ఎనగుర్తి గ్రామానికి చెందిన 50 మంది యువకులు శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో చేరికైనారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర మంత్రి హరీష్ రావు పదేపదే బిజెపి పై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.బిజెపి గెలిచిన చోట మోటార్లకు మీటర్లు పెడతారని ప్రతి సభలో మంత్రి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు.తాను ఎమ్మెల్యే గా గెలిచిన ఈ మూడేళ్లలో దుబ్బాకలో, తమ పార్టీ ఎమ్మెల్యే గెలిచిన హుజురాబాద్ లో ఎన్ని మోటార్లకు మీటర్లు పెట్టామో రుజువు చేయాలని డిమాండ్ చేశారు.మంత్రి హరీష్ రావు కు ఏమి మాట్లాడాలో తెలియక మోటార్లకు మీటర్లు పెడుతున్నారని తమ పార్టీ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజాస్వామ్య దేశంలో ఎవరికి నచ్చిన పార్టీని వారు స్వీకరించే స్వేచ్ఛ ఉందని, రాజ్యాంగం ఆ హక్కుల్ని కల్పించిందన్నారు.తమ పార్టీలోకి చేరికల్ని చూసి ఓర్వలేక మంత్రి హరీష్ రావు తమపై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఆ తర్వాత పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో బండి శ్రీనివాస్ గౌడ్ కు చెందిన భవనం గ్యాస్ సిలిండర్ పేలి కూలిపోయింది.శనివారం ఈ భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులు ప్రభుత్వంతో మాట్లాడి తాత్కాలిక వసతిని ఏర్పాటు చేయిస్తామన్నారు.ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామన్నారు.బిజెపి నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు 8 వరకు అవకాశం



నవ తెలంగాణ- దుబ్బాక

ఐటిఐ కోర్సుల్లో ప్రవేశం పొందగోరు విద్యార్థులకు ఐదవ విడతలో భాగంగా అక్టోబర్ 1 నుండి 8 వరకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ తెలిపారు.శనివారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు.ఇదివరకే అప్లై చేసుకున్నవారు అక్టోబర్ 9న స్పాట్ అడ్మిషన్ పొందవచ్చున్నారు.కొత్తగా ఐటిఐ లో అడ్మిషన్స్ పొందేవారు %టీఫ్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఙఅ% అనే వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఫిట్టర్ ట్రేడ్ లో 12 సీట్లు ఖాళీలు ఉన్నాయని, ఈ విద్యా సంవత్సరంలో ఐటిఐ లో అడ్మిషన్లు పొందుటకు ఇదే చివరి అవకాశమన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టార్గెట్ బాల్ పోటీలకు మహతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థి



నవ తెలంగాణ -గజ్వేల్

ఆగస్టు 26, 27 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గజ్వేల్ మండలం లోని మహతి విద్యానికేతన్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి యమ్.డి అమన్ ప్రతిభ చాటారు. జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. మహారాష్ట్ర రాష్ట్రంలో అక్టోబర్ 2 నుండి 6 వరకు జరిగే జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొన్నారు. మహతి హైస్కూల్ కరస్పాండెంట్ .గోపినాథ్ శర్మ , ప్రిన్సిపల్.షబానా ముంతాజ్ మేడం వైస్ ప్రిన్సిపల్ శశిధర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుని తీర్చిదిద్దినటువంటి పీఈటీలు విజయ్ కుమార్, శ్రీ కుమార్, తిరుపతి , భార్గవి లను పాఠశాల తరపున ప్రత్యేకంగా అభినందించారు.

నర్సన్నపేటలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మర్కుక్

ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం మెడిసిటీ హస్పిటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మర్కుక్ సర్పంచ్ నర్సన్నపేట సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డిలు అన్నారు.శనివారం మండలంలోని నర్సన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మెడిసిటి ఆసుపత్రి అద్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం, కృష్ణ, మహతి, సాయితేజ, చంద్రిక, స్టాఫ్ నర్సు లీలా, మార్కెటింగ్ టీం సభ్యులు బాబుగౌడ్, శేఖర్, బాలకృష్ణ తదితరులున్నారు.

ఎమ్మెల్యే రసమయి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే రసమయిని శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భరోసా, సఖి లాంటి పథకాలు ఎక్కడా లేవు

మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



భరోసా, సఖి లాంటి ప్రభుత్వ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రూ.1.18 కోట్లతో నిర్మించిన సఖి, భరోసా భవనాలను శనివారం డీజీపీ అంజన్‌కుమార్‌తో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సఖి భరోసా సెంటర్లు మహిళలకు, చిన్న పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాధితులు ఎవరైనా ఇక్కడికి వచ్చి అన్ని రకాలుగా న్యాయం, వైద్యం, రక్షణ పొందాలన్నారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు, మహిళలపై అత్యాచారాలు, దాడులు జరిగినపుడు ఇలాంటి భవనాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన లైబ్రరీకి ఆకర్షణ అమ్మాయి 780 బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని, చాలా సంతోషమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, అడిషనల్ డిజిపి ఉమెన్ సెఫ్టీ శికాగోయాల్, డిఐజి రమేష్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన నర్సారెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి తండ్రి ర్యాకం ముత్యాలు (68) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావులు వేరు,వేరుగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మర్కుక్ జెడ్పీటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్,చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,రైతు బందు సమితి గ్రామాద్యక్షులు జాలని బాలనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాద్యక్షులు తాండ కనకయ్య గౌడ్,సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్,గుర్రాల నర్సింలు, పత్తి నర్సింలు యాదవ్, వనం అంజనేయులు, ప్రవన్ కల్యాణ్, తదితరులున్నారు.

బయో ఎరువుల వాడకంపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ జగదేవపూర్

రైతులు పండించిన పంటలు స్వయంగా రైతులే ఉత్పత్తి చేసేస్థాయికి చేరుకోవాలన్నదే లక్ష్యమని సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జగదేవపూర్ మండలంలోని అలిరాజ్ పేట గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్, చిన్న రైతుల వ్యాపార సహకార సంస్థ ఆధ్వర్యంలో రైతుల ఉత్పత్తి దారుల సంస్థ వార్షిక సర్వసభ్య మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటలను వారే స్వయంగా ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకోవాలని కోరారు. అలాగే పంటలకు బయో ఎరువులను, మందులను వాడాలని సూచించారు. సేంద్రీయ పద్ధతిలో పంటలను పండించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు చైర్మన్ రాచమల్ల కరుణాకర్ , వైస్ చైర్మన్ వెంకటయ్య, కార్యదర్శి బ్రహ్మచారీ , ఉప కార్యదర్శి దర్గయ్య,సిఈఓ రాజేందర్ రెడ్డి, కోశాధికారి కరుణాకర్ రెడ్డి , బాపు రెడ్డి, లలిత, నర్సింలు , మహేందర్ , నర్సింలు, సిబ్బంది శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమేష్, పద్మారావు, రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ సత్తిరెడ్డి, రైతులు బాపురెడ్డి, రాజు, స్వామి, యాదగిరి, రజక సంఘము మండల అధ్యక్షుడు ఎల్లేష్ సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక పీస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో పాత పంటల పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్యా మాట్లాడుతూ హరిత విప్లవం పేరుతో పంటల ఉత్పత్తి పెరిగినప్పటికీ పర్యావరణం ఎంతో విధ్వంసానికి గురఅయింది అని అన్నారు. భూమిలో 2 లేక 3 పంటలు వేయడం వల్ల మోనోక్రోపిన్ మూలంగా ఎన్నో కొత్త రోగాలు వస్తున్నాయి అన్నారు.విచ్చల విడిగా పురుగు మందులు, రసాయన ఎరువులు కలుపు నివారణ మందులు వాడడం వల్ల భూమి నిరుపయోగంగా జీవం నశించి పోతుంది అన్నారు. వ్యవసాయ రంగం అంత కాలుష్యమై పర్యావరణానికి హని కల్గిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల రైతులు రసాయన రహిత సేంద్రియ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అన్నారు. రైతులు వారి కుటుంబానికి సరిపడా ఆహార ఉత్పత్తులు చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో పలుగడ్డ సర్పంచ్ రాజేశ్వరి రవి, నర్సింలు, పీస్ సంస్థ సిబ్బంది కొంపెల్లి మహేష్, మల్లేశం, వినయ్, ముత్యం, భాగ్యలక్ష్మి, శోభ, వెంకటలక్ష్మి, నాగమణి, పద్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక




నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా హిందూ వాహిని జిల్లా కమిటీ రాష్ట్ర శాఖ సూచన మేరకు ఎన్నుకొన్నట్లు జిల్లా అధ్యక్షుడు బస్వరాజు సత్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షుడిగా బండి కిరణ్ కుమార్, జిల్లా సమాచార సేకరణ అర్జున్, జిల్లా ప్రచార ప్రముఖ్ ఎస్ ప్రశాంత్, జిల్లా మహిళా ప్రముఖ్ బండి దీప , జిల్లా యువ వాహిని శివప్రసాద్ , జిల్లా ఆర్థిక ప్రముఖ్ పరశురాములు, జిల్లా అడ్వకేట్ ప్రముఖ్ ప్రదీప్ కుమార్, జిల్లా సంపర్క ప్రముఖ్ డి రాజు, జిల్లా అధ్యాపక్ పుల్లూరు రవి, కార్యాలయ ప్రముఖ్ శ్రీకాంత్, మహిళా టోలి మెంబర్ గా ప్రవళిక, అక్షయ్, సమాచార టోలి మెంబెర్ గా నరేష్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. హిందూ వాహిని రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివాజీ గణేష్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ పొన్నాల శివ, జోనల్ ఇంచార్జ్ సత్యం పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ కోసం పడిగాపులు

నవ తెలంగాణ- గజ్వేల్



ఆధార్ అప్డేట్ కోసం ప్రజలు ఆధార్ సెంటర్‌కు బారులు తీరుతున్నారు. గజ్వేల్ పట్టణంలో రోజుకు వందల సంఖ్యలో ఆధార్ సెంటర్ లకు ప్రజలు వచ్చి ఫోను నెంబరు, ఫోటో లింకు కోసం ప్రజలు ఆధార్ సెంటర్ కి వస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో పరిధిలో ఉన్న ఆధార్ సెంటర్ వద్ద ఎక్కడ చూసినా బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. గజ్వేల్ పట్టణంలో మరిన్ని ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులను కోరుతున్నారు. ఒక రోజుకు 40 లింకులు కలుస్తున్న అన్నారు. చిన్నపిల్లల ఫోటోలు ఎక్కువ సెంటర్లో తీసుకొస్తున్నారు. ఆధార్ కార్డులో చిన్న పిల్లల ఫోటోలు లింక్ చేసేందుకు భారీగా తరలివస్తున్నారు.